

22న గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక



విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ నెల 22న నగరానికి రానున్నారు. బుధవారం రాత్రి 9.05 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్న ఆయన రోడ్డు మార్గంలో పోతినమల్లయ్యపాలెంలోని వైజాగ్ కన్వెన్షన్‌లో జరిగే ఒక కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నోవాటెల్ హోటల్ వెళతారు. మరుసటి రోజు సాయంత్రం 4.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి బెంగళూరు వెళ్తారు.

జోరందుకున్న బాణసంచా విక్రయాలు

గత ఏడాదితో పోలిస్తే పెరిగిన అమ్మకాలు

- వర్షాలు లేకపోవడంతో ఫుల్ జోష్
- ధరలు పెరిగినా విక్రయాలపై పడని ప్రభావం

వ్యాపారులకు దీపావళి ధమాకా!

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి):

దీపావళి నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బాణసంచా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నగర పరిధిలోని ఏయూ, ఆల్వార్‌దాస్ మైదానాలతోపాటు మధురవాడ, ఎన్ఏడీ, గాజువాక ప్రాంతాల్లో ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారు.

జిల్లాలో మొత్తం 530 మందికి అధికారులు బాణసంచా విక్రయాలకు లైసెన్సులు మంజూరుచేశారు. కొన్నిచోట్ల వీధుల్లో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. గత ఏడాదితో పోలిస్తే 20 నుంచి 30 శాతం అమ్మకాలు పెరిగినట్టు వ్యాపారులు చెబుతున్నారు. గత ఏడాది దీపావళికి ముం దు వర్షాలు కురవడంతో అమ్మకాలపై ప్రభావం పడింది. ఈ ఏడాది వర్షం లేకపోవడం వ్యాపారులకు కలిసి వచ్చింది. సోమవారం కూడా వర్షం లేకపోతే స్టాక్ క్లియర్ చేసేస్తామని చెబుతున్నారు. ఇక ధరలు ఐదు నుంచి పది శాతం పెరిగాయి. అయితే అమ్మకాలపై పెద్దగా ప్రభావం పడలేదంటున్నారు.



ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో స్టాల్స్ వద్ద కొనుగోలుదారుల రద్దీ



ప్రత్యేక ఆఫర్లు

నగర పరిధిలో బాణసంచా విక్రయిస్తున్న వ్యాపారులు ప్రత్యేక ఆఫర్లతో వినియోగదా రులను ఆకట్టుకుంటున్నారు. 40, 50, 60 శాతం తగ్గింపు అంటూ ఆకట్టుకునే ప్రయ త్నం చేస్తున్నారు. ఇదే అదనుగా గత ఏడాది నిల్వలను క్లియర్ చేసుకుంటున్నారు. దీంతో వినియోగదారులు ఎగబడుతున్నారు.

నేడు కీలకం..

ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో ఆదివారం ... మిగతా 8వ పేజీలో

అనుమతుల్లేకుండానే విక్రయాలు

- వ్యాపారులకు పోలీసుల మద్దతు
- అగ్నిమాపకశాఖ అధికారులదీ అదే తీరు
- ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత? -8లో

యారాడలో ఇద్దరు యువకుల గల్లంతు

- సముద్రంలో స్నానం చేస్తుండగా ప్రమాదం

మల్కాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సముద్ర స్నానానికి ఉపక్రమించిన వారిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. ఈ ఘటన ఆదివారం యారాడ వద్ద జరిగింది. వివరాలిలా ఉన్నాయి...



గల్లంతైన గణేష్, పవన్ (ఫైల్ ఫొటో)

గాజువాకకి చెందిన తొమ్మిదిమంది స్నేహితులు ఆదివారం ఉదయం యారాడ తీరానికి చేరుకుని, కొద్దిసేపు సరదాగా గడిపారు. మధ్యాహ్నం స్నానానికని సముద్రంలో దిగారు. కొద్దిసేపటికి గణేష్ (18), పవన్ (22) కెరటాల తాకిడికి కొట్టుకుపోయారు. ఇది గమనించిన స్నేహితులు రక్షించాలని కేకలు వేశారు. సమీపంలో లైఫ్‌గార్డ్స్ లేకపోవడంతో అక్కడికి కొద్దిదూరంలో ఉన్న వారి వద్దకు వెళ్లి ఘటనను వివరించారు. వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని, గాలించినా ఫలితం కనిపించలేదు. సమాచారం మేరకు పోలీసులు తీరానికి చేరుకుని వివరాలను సేకరించారు. గల్లంతైన యువకుల కోసం ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గల్లంతైన వారిలో పవన్ ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా, గణేష్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదువుతున్నాడు. ఘటనపై న్యూపోర్టు సీఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ షాపుల్లో దారుణం

చనిపోయిన కోళ్లను విక్రయిస్తున్న నిర్వాహకులు

- వ్యాన్‌లలో దర్జాగా దుకాణాలకు తరలింపు
- సాధారణ చికెన్‌తో కలిపి విక్రయాలు
- ఇటీవల పెదగదిలి చికెన్ దుకాణంలో వెలుగులోకి
- వీడియోతీసి జీవీఎంసీ అధికారులకు పంపిన స్థానికుడు
- రూ.5 వేల జరిమానాతో సరిపెట్టేసిన అధికారులు
- నగరంలోని అనేక చికెన్ దుకాణాల్లో ఇదే తీరు



పెదగదిలిలో చికెన్ దుకాణానికి తీసుకువచ్చిన చనిపోయిన కోళ్లు

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

నగరంలోని కొందరు చికెన్ దుకాణాల నిర్వాహకులు దారుణానికి ఒడిగడుతున్నారు. తమ జేబులు నింపుకునేందుకు ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. కోళ్లఫారాల్లో వివిధ కారణాలతో చనిపోయిన కోళ్లను వ్యాన్లలో నగరానికి తీసుకువచ్చి దుకాణాల్లో దింపేస్తున్నారు. చనిపోయిన కోళ్లను సాధారణ చికెన్‌తో కలిపి విక్రయిస్తున్నారు. ఈ దారుణాలపై అధికారుల వద్ద సమాచారం ఉన్నప్పటికీ చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా పెదగదిలి జంక్షన్‌లోని ఒక చికెన్ దుకాణంలో చనిపోయిన కోళ్లను వ్యాన్ నుంచి దింపుతున్న వీడియో బయటపడడంతో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది.

జీవీఎంసీ పరిధిలో సుమారు ఐదు వేల చికెన్ దుకాణాలున్నాయి. నగర శివారుతోపాటు పొరుగు జిల్లాల్లోని కోళ్లఫారాల నుంచి కోళ్లను ట్రేడర్లు వ్యాన్ల ద్వారా చికెన్‌దుకాణాలకు చేరవేస్తుంటారు. కొందరు కోళ్లఫారాల యజమానులు తమ ఫారాల్లో పెంచిన కోళ్లను నేరుగా చికెన్ దుకాణాలకు సరఫరా చేస్తుంటారు. ఫారాల్లో పెరిగే కోళ్లకు వివిధ రకాల వైరస్‌ల బెడద వుంటుంది. దీనివల్ల తరచూ కోళ్ల మృత్యువాత పడుతుంటాయి. కొన్నిసార్లు కోళ్లను ఫారంలో ఎక్కువ కాలం ఉంచాల్సిన ... మిగతా 8వ పేజీలో

‘ఉక్కు’లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు

- మరో 500 మందిని తొలగిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు
- తీవ్ర ఆందోళనలో కార్మిక సంఘాలు

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్‌ప్లాంటులో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు పరంపర కొనసాగుతోంది. ఈ క్రమంలో శనివారం రాత్రి ప్లాంటులో పనిచేస్తున్న సుమారు ఐదు వందల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తూ యాజమాన్యం ఉత్తర్వులిచ్చింది. ఇప్పటికే దపదపాలుగా సుమారు 4,500 మంది కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం తొలగించింది. ఈ చర్యలను నిరసిస్తూ నిర్వాసిత సంఘాలు ఇప్పటికీ ఆందోళనలు చేస్తున్నాయి. గతంలో తొలగించిన వారిలో ఎక్కువమంది కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు. దీంతో పాటు కొంతమంది కాంట్రాక్టర్ల టెండర్‌ల గడువు ముగియడంతో పునరుద్ధరించలేదు. దీంతో వారివద్ద పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు పని లేకుండా పోయింది. స్టీల్‌ప్లాంటులో ఇప్పటికే కార్మికుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ పరిస్థితిలో ఉన్న వారిని కూడా తొలగిస్తుండడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై అదనపు భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హాజరు వివాదం

- సాంకేతిక సమస్యకు ఎలా బాధ్యులం?
- విద్యాశాఖ తీరుపై ఉపాధ్యాయ సంఘాల మండిపాటు

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పాఠశాల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయుల హాజరు నమోదుపై వివాదం తలెత్తింది. ఉపాధ్యాయుల సొంత సెల్‌ఫోన్‌లో సమావేశాలకు హాజరైనట్టు ‘ఇన్’, ‘అవుట్’ నమోదు చేసుకుంటారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు క్లస్టర్ల వారీగా సమావేశాలు ప్రారంభమై సాయంత్రం ఐదుగంటల వరకు సాగాయి. సమావేశాలకు హాజరైన ఉపాధ్యాయులు తొలుత హాజరు వేసుకున్నారు. సమావేశం ముగిసిన తరువాత బయటకు వెళ్లినట్టు మరోసారి నమోదుచేసుకునే క్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో వారు పలుమార్లు ప్రయత్నించి తరువాత పట్టించుకోలేదు. దీనిని పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలుసుకుని జిల్లాల నుంచి సమాచారం కోరారు. ఈ నేపథ్యంలో క్లస్టర్ సమావేశాల నుంచి బయటకు వెళ్లే సమయాన్ని నమోదుచేయని ఉపాధ్యాయులు వివరణ ఇవ్వాలని మండల విద్యాశాఖాధికారులు ఆదేశించారు. దీంతో టీచర్లు అవాక్కయ్యారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరం వ్యక్తంచేశాయి. రాష్ట్రవ్యాప్తంగా శనివారం సాయంత్రం ఐదుగంటల సమయంలో టీచర్లంతా ఒకేసారి నమోదుకు ప్రయత్నించినపుడు సర్వర్ బిజీ కావడంతో సాంకేతిక సమస్య తలెత్తితే దానికి ఉపాధ్యాయులు ఎలా బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సాంకేతిక ... మిగతా 8వ పేజీలో

అప్పన్నకు స్వర్ణ పుష్పార్చన



స్వర్ణ పుష్పాలతో పూజ చేస్తున్న అర్చకస్వామి

సింహాచలం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సింహాద్రి అప్పన్న స్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా ఆదివారం స్వర్ణ పుష్పార్చన, నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలను యథా విధిగా పూర్తి చేశాక ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి వేదికపై అధిష్ఠింపజేశారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలు చేసి షోడశోపచారాలు సమర్పించారు. నారసింహ అష్టోత్తర శతనామావళిని పఠిస్తూ బంగారు సంపెంగలతో పూజలు చేశారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చాక భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఇదే వేదికపై సింహాచలేశుని నిత్య కల్యాణాన్ని జరిపారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



అనంతవరంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

పద్మనాభం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతవరం గ్రామంలో దీపావళి పండుగను పురస్కరించుకుని విజయరాంపురం ఇందూ జ్ఞానవేదిక ప్రబోధ సేవా సమితి సభ్యులు త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దీపావళి ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రచార వాహనం ద్వారా ఇందూ జ్ఞాన వేదిక సాహిత్యం గురించి కూడా చర్చించారు. కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు కె.త్రినాథరావు, సభ్యులు కృష్ణ సూరప్పడు, భవానీ, అచ్చయ్యమ్మ, రాజు, బంగారుతల్లి, తదితరులు పాల్గొన్నారు.

పురాతన పురపాలక భవనాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దాలి

▸▸ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు టీడీపీ 3వ వార్డు నేతల వినతి



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

భీమునిపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : భీమిలి పురాతన పురపాలక సంఘ కార్యాలయ భవనాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును జీవీఎంసీ 3వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు కోరారు. టీడీపీ వార్డు తెలుగు యువత నాయకుడు గొలగాని నరేంద్రకుమార్ నాయకత్వంలో ఎమ్మెల్యే గంటాను కలిసి వినతి పత్రం అందించాచారు. ఆదివారం బీచ్ రోడ్ లోని టీడీపీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ.. ప్రధానంగా పురాతన సంపదగా ఉన్న మునిసిపల్ భవనం నిరుపయోగంగా శిథిలమైపోతుందని ఆవేదనవ్యక్తం చేసారు. అందువల్ల ఈ భవనాన్ని పునరుద్ధరించి భీమిలి మ్యూజియంగా అభివృద్ధిచేయాలని కోరామన్నారు. అలాగే, ఈ భవనాన్ని ఆనుకుని వున్న జోనల్ కార్యాలయానికి వచ్చే మార్గంలో ఇటు కేంబ్రిడ్జి స్కూల్ వద్ద, అటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రెండు గేట్లు, వాటికి నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ మ్యూజియంలో దేశంలో రెండవదిగా, రాష్ట్రంలో మొదటి పురపాలక సంఘంగా చారిత్రక ప్రాధాన్యం పొందిన పురపాలక సంఘం చరిత్రతో బాటు, భీమిలి పురాతన ఆలయాలు, బౌద్ధుల, పురాణ ప్రాశస్త్యం తెలిపే చారిత్రక ఆధారాలన్నింటిని ఈ మ్యూజియంలో భద్రపరచాలన్నారు. ప్రతీ రోజు భీమిలికి విచ్చేస్తున్న పర్యాటకులు, సందర్శకులు, యాత్రికులు సందర్శించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బీచ్‌రోడ్డులో ఉన్న బస్టాప్ నుంచి జోనల్ కార్యాలయం మీదుగా ఉప్పుటేరు, తోటవీధి వరకూ రహదారిని నిర్మిస్తే ఉదయం వేళల్లో వాకింగ్ చేయడానికి ఎంతో ఆహ్లాదరకరంగా ఉంటుందన్నారు. దీనికి సంబంధిత రహదారిలో ప్రైవేటు వాహనాలు రాకపోకలకు అవకాశం లేకుండా కేవలం పెడస్ట్రియన్ స్ట్రీట్‌గానే నిర్వహించాలని సూచించారు. జోనల్ కార్యాలయాన్ని ఆనుకుని శిథిలమైపోతున్న పురాతన పోర్టు షిప్పింగ్ కార్యాలయాన్ని పునర్నిర్మించడానికి చర్యలు తీసుకుని టూరిస్ట్ గెస్ట్ హౌస్‌గా నిర్వహించాలని, ఉప్పుటేరు మధ్య వరకూ సీసీ రహదారి నిర్మించి మధ్యలో ఆకర్షణీయమైన సోయగాన్ని లేదా గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని గాని ఏర్పాటు చేసి పర్యాటకంగా భీమిలిని అభివృద్ధి పరచాలని కోరామన్నారు. నవంబరు 30న విశాఖ, భీమిలి ఉత్సవాలు నిర్వహించనున్నందున ఆలోగా ఈ చర్యలు తీసుకుని ఉత్సవాలకు భీమిలిని పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దాలని కోరామన్నారు.

తమ విన్నపంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తామని తెలిపారన్నారు. అలాగే, జోనల్ కమిషనరు అయ్యప్పనాయుడుకు కూడా వినతి పత్రాన్ని అందించామన్నారు. సమావేశంలో టీడీపీ 3వ వార్డు సీనియర్ నాయకులు గాడు సన్యాసినాయుడు, అర్థపాక గురునాథరావు, కనకల అప్పలనాయుడు, కంచర్ల కామేశ్వరరావు, గండిబోయిన పోలిరాజు, ఆవాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



కప్పస్తంభం వద్ద విజయనగరం డీఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి దంపతులు



యలమంచిలి ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సింహాచలం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వరాహ లక్ష్మీనృసింహస్వామిని ఆదివారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, విజయనగరం డీఆర్వో సింగాల శ్రీనివాస మూర్తి దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు అధికార మర్యాదలతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నాక వారి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనాలు, అధికారులు స్వామివారి ప్రసాదాలను వారికి అందజేశారు.

యూజీసీ ఎంఏటీటీసీ గౌరవ డైరెక్టర్‌గా ఈశ్వర్‌కుమార్

▸▸ అంతర్జాతీయ విద్యార్థుల వ్యవహారాల డీన్‌గా పాల్ డగ్లస్



ఏయూ వీసీ రాజశేఖర్ నుంచి నియామక పత్రం అందుకుంటున్న ఈశ్వర్‌కుమార్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర యూనివర్శిటీ యూజీసీ మాల వీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్‌గా ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ కె.ఈశ్వర్‌కుమార్ నియమితులయ్యారు. ఏయూ వీసీ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్‌గా ప్రొఫెసర్ ఎస్ పాల్ డగ్లస్ నియమితులయ్యారు. సెక్యూరిటీ విభాగం ప్రొఫెసర్ ఇన్‌చార్జ్‌గా ప్రొఫెసర్ సీహెచ్ ఆశ ఇమ్మానియేల్ రాజు నియమితులయ్యారు. వీటితో పాటు ఇంజనీరింగ్ కళాశాల మొదటి ఏడాది నుంచి విద్యార్థులకు కో-ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ వై.రామకృష్ణ, ప్రొఫెసర్ కె.పద్మలను నియమించారు. అంతర్జాతీయ విద్యార్థుల విభాగం అసోసియేట్లుగా ప్రొఫెసర్ ఎన్ఎం యుగంధర్, ప్రొఫెసర్ ఎం.విజయశాంతి నియమితులయ్యారు. యూజీ పరీక్షల అసోసియేట్ డీన్‌గా డాక్టర్ ఎం.మురళీకృష్ణకుమార్ నియమితులయ్యారు. వీరికి వీసీ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్, రెక్టార్ పి.కింగ్ నియామక ఉత్తర్వులను అందించి అభినందించారు.

హోమియో వైద్య శిబిరం

భీమునిపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చిన్నబజార్ డచ్‌రోడ్‌లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఆ సంస్థ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ నిర్వహించిన ఈ శిబిరంలో 85 మంది వివిధ దీర్ఘకాలిక రోగాల బాధితులకు హోమియో వైద్య సేవలందించి, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ప్రముఖ హోమియో వైద్యులు టి జగన్నాథరావు, టిజె మోహన్‌లు హోమియో వైద్య పరీక్షలు నిర్వహించారు.

సామాజిక కార్యక్రమాలు చేపడదాం

▸▸ ఆత్మీయ సమావేశంలో పూర్వ విద్యార్థులు తీర్మానం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

తగరపువలస, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : తగరపువలస పరిధిలో నిరుపేద విద్యార్థులకు ఆర్థికసాయం చేయాలని, వారి సంక్షేమం కోసం కృషి చేయాలని చిట్టివలసలో 1979లో పదో తరగతి చదివిన విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఆదివారం చిట్టివలస రామాలయం వద్ద ఫంక్షను హాలులో జరిగిన పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డీవీ చలపతిరావు అధ్యక్షత సమావేశం జరిగింది. చలికాలంలో పేదలకు రగ్గులను పంపిణీ చేయాలని, నిరంతరం తగరపువలస చిట్టివలస పరిసర ప్రాంతాలలో ఉంటున్న బిచ్చగాళ్లకు ఆహార పొట్లాలను అందించాలని తీర్మానించారు. కార్యదర్శి పరిమి గోపాల్, గండి సుగుణాకర్‌రావు సంస్థ ద్వారా ఇంతవరకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. తాము చదివిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో దేశనాయకుల విగ్రహాలకు రక్షణగా షెడ్డును నిర్మించామని అన్నారు. ఆధ్యాత్మికవేత్త, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సుంకరి రామప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పొట్నూరు మురళీమోహనరావు, కళాసాహితి అధ్యక్షుడు వర్మ, పలివెల నాగరాజు, బంగారాజు, హేమంతుకుమార్ కె.ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి
క్రీడా పోటీల్లో విజేతలు వీరే..

తగరపువలస, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ నెల 17, 18 తేదీల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలను ఆదివారం మండల సమన్వయకర్త వి.అచ్యుతరావు ప్రకటించారు. 14 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో కబడ్డీలో విన్నర్లుగా మజ్జిపేట హైస్కూల్, రన్నర్‌గా భీమిలి మున్సిపల్ హైస్కూల్ నిలిచాయి. ఖో-ఖో పోటీలలో విన్నర్లుగా ఎన్‌ఎస్‌బీఏ స్కూల్, రన్నర్లుగా చిన ఉప్పాడ స్కూల్ గెలుపొందారు. వాలీబాల్ పోటీలో విన్నర్‌గా ఎన్‌ఎస్‌బీఏ స్కూల్, రన్నర్‌గా భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిలిచాయి. బాడ్మింటన్‌లో విన్నర్‌గా సంగివలస శశి స్కూలు, రన్నర్‌గా తిరుమల స్కూల్, చదరంగంలో విన్నర్‌గా టి.సతీష్ (చిట్టివలస) రన్నరుగా కె.హర్షవర్ధన్ (నవజీవన్) ఎన్నికయ్యారు.

అండర్-17 విభాగం బాలుర విభాగంలో కబడ్డీలో విన్నర్‌గా చిట్టివలస జడ్పీహెచ్ఎస్, రన్నర్‌గా లక్ష్మీపురం హైస్కూలు, ఖో-ఖోలో విన్నర్‌గా ఎన్ఎస్‌సి స్కూల్, రన్నర్‌గా భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వాలీబాల్‌లో విన్నర్‌గా సిడార్ స్కూల్, రన్నర్‌గా భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాడ్మింటన్‌లో విన్నర్‌గా భీమిలి బీజీఎం స్కూలు రన్నర్‌గా చిట్టివలస అంబేడ్కర్ హైస్కూల్, చదరంగంలో విన్నర్‌గా భరత్ సాయి (ఎన్ఎస్‌బీ స్కూల్), విన్నర్‌గా భీమిలి సెయింటాన్స్ స్కూల్ జట్లు గెలుపొందాయి.

కాగా, బాలికల విభాగంలో అండర్-14 విభాగంలో కబడ్డీలో విన్నర్‌గా దాకమర్రి హైస్కూలు, రన్నర్‌గా చిట్టివలస హైస్కూల్, ఖో-ఖోలో విన్నర్‌గా చిట్టివలస హైస్కూల్, రన్నర్‌గా లక్ష్మీపురం హైస్కూల్, బాడ్మింటన్‌లో విన్నర్‌గా భీమిలి సన్ స్కూల్, రన్నర్‌గా భీమిలి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్, చదరంగంలో విన్నర్‌గా పాడి జ్ఞానేశ్వరి (భీమిలి ఏపీ రెసిడెన్సియల్ స్కూల్), రన్నర్‌గా కొమ్మూరి శరణ్య (భీమిలి ప్రభుత్వ హైస్కూల్) జట్లు గెలుపొందినట్టు వెల్లడించారు.

అండర్ 17 బాలికల విభాగం కబడ్డీలో విన్నర్‌గా లక్ష్మీపురం హైస్కూల్, రన్నర్‌గా మజ్జిపేట హైస్కూల్, ఖో-ఖోలో విన్నర్‌గా ఆర్ తాళ్లవలస హైస్కూల్, రన్నర్‌గా చిట్టివలస బాలికల హైస్కూల్, బాడ్మింటన్‌లో విన్నర్‌గా భీమిలి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్, రన్నర్‌గా చిట్టివలస శారదా హైస్కూల్, చదరంగంలో విన్నర్‌గా అల్లబోయిన జోత్స్న (చిట్టివలస హైస్కూల్) రన్నర్‌గా అలిపల్లి దేవయాని (నవజీవన్ స్కూల్) గెలుపొందినట్టు తెలిపారు.

ఈ పోటీలు మండల స్థాయిలో ఉత్సాహంగా జరిగాయని వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పర్యవేక్షణ చేశారని అచ్యుతరావు తెలిపారు. వీరికి బహుమతి ప్రదాన కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించనున్నట్టు చెప్పారు.







ఇతరులకు సహాయం అందించాలి : సీపీ శంఖబ్రత బాగ్చి


ప్రసంగిస్తున్న పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : అవసర సమయాల్లో ఇతరులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. ఎంవీపీ కాలనీ సత్యసాయి మందిరంలో సత్యసాయి యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన యువ వికాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితంలో మంచి పనులు చేయాలన్నారు. సత్యసాయి దివ్య ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. మంచి పనులే మనల్ని రక్షిస్తాయయన్నారు. సీపీని సత్యసాయి సేవా సంస్థల విశాఖ జిల్లా అధ్యక్షుడు పీఆర్ఎస్ఎన్ నాయుడు, ఇతర పదాధికారులు సన్మానించారు. కార్యక్రమంలో సిటీ కన్వీనర్ సాయి కుమార్, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన లక్ష్మీప్రియ గాత్ర కచేరీ


కీర్తనలు ఆలపిస్తున్న లక్ష్మీప్రియ

మహారాణిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : శ్రీరాఘవేంద్ర స్వామి ఆలయంలో ఐవీఎల్ శాస్త్రి సంగీత సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గాత్ర కచేరి ఆకట్టుకొంది. రామ్‌నగర్‌లోని శ్రీరాఘవేంద్ర స్వామి ఆలయంలో సమితి చైర్మన్ ఎ.వెంకటరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కుమారి ఆర్.లక్ష్మీప్రియతో మధురంగా పలు సంకీర్తనలు ఆలపించి ఆకట్టుకున్నారు. కె.గాయత్రీ వరేణ్యా, పీవీఎస్ బాలజీ యువరాజ్ వాద్య సహకారం అందజేశారు.ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, సమితి ప్రతినిదులు కె.సుబ్రమణ్యం, మదుబాబు, పి.జగన్మోహనరావు, మధుసూదనరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఏయూలో ప్రకృతి పంటల సంత

మద్దిలపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర విశ్వవిద్యాలయం నార్త్ క్యాంపస్‌లో గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆర్గానిక్ సంతకు విశేష స్పందన లభించింది. ప్రకృతి పంటలు వినియోగించే నగర వాసులు సంతను సందర్శించి ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ కేంద్ర కమిటీ సభ్యులు జె.కుమారస్వామి మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించే పంటలను ఆరగించడం ఆరోగ్యకరమన్నారు. ఎరువులు వినియోగించి పండించిన పంటలు హానికరమన్నారు. హానికరమైన కెమికల్స్ వాడకుండా పండించిన బియ్యం, పప్పులు, కూరగాయలు, చెక్క గానుగ నూనెలు, బెల్లం, వంటి ఉత్పత్తులు విక్రయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, అశోక్, జేవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం

వెంకోజీపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : కొత్త వెంకోజీపాలెంలోని పీల వారి ఆధ్వర్యంలో ఆదివారం గౌరీ పరమేశ్వరి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు గౌరీ పరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించి, పందిరిలో పొందుపరిచారు. మహిళలంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21 రోజుల పాటు ఈ ఉత్సవాలను కొనసాగించనున్నట్టు మహిళలు తెలిపారు. కార్యక్రమంలో పీల రామలక్ష్మి, పీల జోష్యులపాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఏడుగురు గురుకుల విద్యార్థులు



ఆరిలోవ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర కారాగారం సమీపంలో గల శ్రీకృష్ణాపురంలో ఆదివారం స్కూలు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 వివిధ క్రీడా పోటీల్లో శ్రీకృష్ణాపురం అంబేడ్కర్ గురుకులానికి చెందిన ఏడుగురు విద్యార్థులుఎంపికైనట్టు గురుకులం ప్రిన్సిపాల్ రత్నవల్లి తెలిపారు. హ్యాండ్‌బాల్‌కు అభి లాష్, చిన్నబాబు, రాహుల్ వరప్రసాద్.., సాఫ్ట్‌బాల్‌లో మనోజ్, అశోక్, బేస్‌బాల్‌లో హేమంత్ ఎంపికైనట్టు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొంది, ఎంపికైన విద్యార్థు లు నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు గుంటూరు, కడప జిల్లాల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని రత్నవల్లి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను విశాఖ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సమన్వయ కర్త గ్రేసీ అభినందించారు.

వైద్య శిబిరం

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పల్మనాలజిస్ట్ కేత ఫణీందర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఇండస్, మెడికవర్ ఆసుపత్రుల సహకారంతో పదహారు రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్టు ఫణీందర్ తెలిపారు. ప్రత్యేక అతిథులుగా ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బుగత సత్యనారాయణ పాల్గొన్నారు. వైద్యులు సునీత, సుధారాణి, శ్వేత, కృష్ణమోహన్, మాదవి లత, విద్యాసాగర్ తదితరులు సేవలందించారు. తెలుగుదేశం నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి, సత్తిబాబు పాల్గొన్నారు.

బైక్ ను ఢీ కొన్న ఆటో : యువకుడికి గాయాలు

తగరపువలస, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : తగరపువలస దరి వలందపేట సర్వీసు రోడ్డులో ద్విచక్రవాహనంపై వస్తున్న చుక్క నాగరాజును శనివారం రాత్రి వెనుక నుంచి ఆటో ఢీ కొనడంతో కింద పడి పోయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే సమీపంలో ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చేర్పించి పోలీసులకు సమాచారం అందించారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

























డ్యూడ్ చిత్రానికి ప్రేక్షకాదరణ ఆనందదాయకం

» హీరో ప్రదీప్



సమావేశంలో మాట్లాడుతున్న చిత్ర హీరో ప్రదీప్ రంగనాథన్

డాబాగార్డెన్స్/సింహాచలం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మూడురోజుల క్రితం విడుదలైన 'డ్యూడ్' సినిమాకు ప్రేక్షకాదరణ బాగుందని చిత్ర కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్ సంతృప్తి వ్యక్తపరిచారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా నగరానికి వచ్చిన ప్రదీప్ ఆదివారం సింహాచలం వరాహలక్ష్మీన్ళ సింహస్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ వర్గాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. కప్పస్తంభ ఆలింగనం చేసుకున్న ప్రదీప్ గోత్రనామాలతో అంతరాలయంలో ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు పూజ చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు ఆశీర్వచనాలీయగా, పర్యవేక్షణాధికారి బి.సత్యశ్రీనివాస్ ప్రసాదం అందజేశారు. నగరంలోని డాబాగార్డెన్స్‌లోని ఓ హోటల్ లోనూ, సింహాచలంలోనూ ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తాను నటించిన రెండు సినిమాలతో పాటు తాజా డ్యూడ్ సినిమాకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారని, అందుకు ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. తమిళనాడులోనూ నా గత చిత్రాలకంటే డ్యూడ్‌కు ఎక్కువ కలెక్షన్స్ వస్తున్నాయని తెలిపారు. తన గత చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' కంటే తొలి, మలిరోజుల్లోనే నాలుగైదు రెట్లు ఎక్కువ కలెక్షన్స్ ఈ సినిమాకు వచ్చాయంటూ నిర్మాతలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. యువత సహా కుటుంబ సభ్యులందరూ చిత్రాన్ని బాగా ఆదరిస్తున్నారన్నారు. భవిష్యత్‌లో కూడా ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా చిత్రాల్లోని నటిస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. తనను కలిసిన అభిమానులతో హీరో ప్రదీప్ సెల్ఫీ తీసుకున్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై ఏపీటీఎఫ్ హర్షం

అక్కయ్యపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ఒక విడత డీఏ విడుదలకు ఆమోదం తెలపడాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) జిల్లా గౌరవాధ్యక్షుడు రాయుడు శ్రీనివాసరావు, సీతమ్మధార మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ దుర్గాకుమారి, శ్రీనివాసరావులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ సంక్షేతాలిచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 2004 సెప్టెంబరు 1కి ముందు నోటిఫికేషన్ ద్వారా సీపీఎస్ విధానంలోకి వచ్చిన ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేస్తామని చెప్పిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు విడుదల చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

గురుస్వామి మృతికి అయ్యప్ప సేవాసంఘం సంతాపం



వసంతరావు గురుస్వామి (ఫైల్)

అల్లిపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం విశాఖపట్నం శాఖ కార్యదర్శి, డీబీకే క్వార్టర్స్ వరసిద్ధి వినాయక భవాని శంకర ఆలయం అధ్యక్షుడు వసంతరావు గురుస్వామి ఆదివారం నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అయ్యప్ప సేవాసంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు దాసాన సత్యనారాయణ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన సేవలను గుర్తు చేస్తూ తూర్పుకోస్తా రైల్వేలో డీఆర్ఎంకు పీఏగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన ఆయన కేరళలోని శబరిమలలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అఖిల భారత అయ్యప్ప సేవాసంఘం సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యునిగా తెలుగు రాష్ట్రాల భక్తులకు సేవలందించారన్నారు.

'గూగుల్ రాకతో యువత వలసబాట ఉండదు'

అక్కయ్యపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖలో గూగుల్ ఏర్పాటుతో యువత ఉద్యోగాల కోసం వలసలు వెళ్లనవసరం లేదని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంతకుమార్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ల కృషితో గూగుల్‌ను ఏపీకి తీసుకొని రావడం వల్ల యువత జీవితాలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనాలోచిత నిర్ణయాలతో చతికిలబడి

- త్రిశంకు స్వర్గంలో కంచరపాలెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల
- 160 మంది విద్యార్థులకు ఒక్కరే టీచర్
- ఒకప్పుడు 296 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు
- అడ్డగోలు విలీనంపై ప్రజాగ్రహం
- ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్న తల్లిదండ్రులు



కంచరపాలెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో ప్రేమ్‌కుమార్ (ఫైల్)

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ కంచరపాలెం ప్రాథమిక పాఠశాల నిర్వహణ లోపంతో నీరసపడింది. ఈ పాఠశాలలో ప్రస్తుతం 160 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గతంలో ఇక్కడ పది మంది ఉపాధ్యాయులు పని చేసేవారు. కూటమి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తక్కువ మంది పిల్లలున్న ప్రాథమిక పాఠశాలలను సమీపంలో గల మరో పాఠశాలలో విలీనం చేయడానికి ఈ ఏడాది మార్చిలో జీవో విడుదల చేసింది. అయితే ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం ఒక పాఠశాలను మరొక పాఠశాలలో విలీనం చేయాలంటే.. తప్పనిసరిగా తల్లిదండ్రుల కమిటీ అంగీకారం ఉండాలి. అయితే గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారులు ఉద్దేశ పూర్వకంగానే నిబంధనలను పట్టించుకోకుండా అప్పట్లో 206 మంది విద్యార్థులు.. 10 మంది ఉపాధ్యాయులు ఉన్న కంచరపాలెం ప్రాథమిక పాఠశాలను సమీపంలో గల ఆర్పీపేట ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులకు కూడా తల్లిదండ్రుల అంగీకారం లేకుండానే తప్పుడు నివేదికలు ఇచ్చారనే ఫిర్యాదులు అందాయి. అప్పట్లో తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, స్థానికులు పాఠశాలను విలీనం చేయవద్దంటూ నిరసనలు తెలియజేసినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా తాము అనుకున్నది చేశారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల కమిటీ ప్రతినిధులు, స్థానికులు కలిసి అధికారుల తీరుకు వ్యతిరేకంగా ఈ ఏడాది పాఠశాలల పునఃప్రారంభం నుంచి దాదాపు రెండు నెలలు ఆందోళనలు చేపట్టారు. జిల్లా కలెక్టర్‌కు కూడా వినతులు సమర్పించారు. స్పందించిన జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ సంబంధిత విద్యాశాఖ అధికారులతో కలిసి పాఠశాలను పలుమార్లు సందర్శించి విద్యార్థులు, తల్లిదండ్రులుతో మాట్లాడి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అయినా వారు ససేమిరా అనడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపి వెళ్లిపోయారు. ఆ తరువాత అధికారులనుంచి ఎటువంటి సమాచారం రాక మళ్లీ ఎస్ఎఫ్ఐ నాయకులు, స్థానిక సీపీఎం నాయకుల ఆధ్వర్యంతో తల్లిదండ్రులు ఆందోళన బాట పట్టారు. 'మీ పాఠశాలను ఎక్కడా విలీనం చేయలేదు.. ఇక్కడే ఉంచుతున్నట్టు అధికారులు తెలపడంతో తల్లిదండ్రులు కాస్త శాంతించారు. అయితే అధికారులు చేపట్టిన విలీనం ప్రక్రియ వల్ల ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన బదిలీల్లో కంచరపాలెం పాఠశాలలో పోస్టులు చూపించకపోవడంతో ఒక్కరే ఇక్కడకు బదిలీపై వచ్చారు. 160 మంది విద్యార్థులకు ఒకరే టీచర్ ఉండడంతో వివిధ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో హడావుడిగా ఆర్పీపేట పాఠశాల నుంచి నలుగురు ఎస్జీటీలను కంచరపాలెం పాఠశాలకు డెప్యుటేషన్‌పై పంపించి ప్రస్తుతం పాఠశాలను నడిపిస్తున్నారు...పాఠశాలను విలీనం చేయలేదు.. త్వరలో కొత్త ఉపాధ్యాయులు వస్తారని అధికారులు చెప్పడంతో తల్లిదండ్రులు నిరీక్షించారు. అయితే మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందినవారికి ఇది ఫౌండేషన్ పాఠశాలగానే అధికారిక వెబ్‌సైట్‌లో కనిపించడంతో ఎవరూ తమ ఆప్షన్లను పెట్టుకోలేదు. వెరసి కథ మళ్లీ మొదటికే రావడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కంచరపాలెం పాఠశాల ఏ స్థితిలో ఉందో అధికారులు సమాధానం చెప్పాలని.. అసలు 206 మంది విద్యార్థులున్న పాఠశాలను విలీనం చేయాల్సిన అవసరం ఏముందంటూ ప్రశ్నిస్తున్నారు. పాఠశాలను యథావిధిగా కొనసాగించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. అధికారులు తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు



గౌరీ పరమేశ్వరుల ప్రతిమలను ఊరేగిస్తున్న భక్తులు

అల్లిపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లిపురం వెంకటేశ్వరమెట్ట వద్ద గౌరీ సేవాసంఘం, వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యంలో 78వ గౌరీపరమేశ్వరుల లీలా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం అర్ధరాత్రి శ్రీగౌరీపరమేశ్వరుల ప్రతిమలను పురవీధుల్లో ఊరేగించి గ్రంథాలయం ఆవరణలో నిలుపుదల చేశారు. ఈ ఉత్సవాలు నవంబరు 15న అనుపు ఉత్సవంతో ముగుస్తాయని, ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పొలమరశెట్టి వెంకటశ్యామ్ కుమార్, పొలమరశెట్టి శ్రీను తెలిపారు. ఊరేగింపులో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన



జీఎస్టీ ప్రయోజనాల్ని తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

మురళీనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్తరంలోని 50వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై నివాసితులకు అవగాహన కల్పించారు. వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ఎస్.వరప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు తెన్నేటినగర్ 234 ఎన్నికల బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. జీఎస్టీ తగ్గింపుతో చేకూరే లాభాల్ని తెలియజేస్తూ ప్రభుత్వం ప్రజోపయోగ కార్యక్రమాల దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు ఎం.శ్రీనివాస్, కిరణ్, నాగరాజు తదితరులు హాజరయ్యారు.

42వ వార్డులో మళ్లీ వెలిసిన బడ్డీలు!



రైల్వేన్యూకాలనీ కేఎన్ఎం పాఠశాల వద్ద బడ్డీలు

అక్కయ్యపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 42వ వార్డులోని పలు ప్రాంతాల్లో రహదారిని ఆక్రమించి బడ్డీలు వెలిశాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. రైల్వేన్యూకాలనీలోని కేఎన్ఎం పాఠశాల వెనుక, ముందు ఇనుప బడ్డీలు తయారు చేసి ఏర్పాటు చేశారు. కొన్ని బడ్డీలు గతంలో ఉన్నవే. మరికొన్ని కొత్తవి పెట్టారు. కొద్ది రోజుల క్రితం జీవీఎంసీ అధికారులు స్మార్ట్ సిటీలో భాగంగా రోడ్డుపై ఉన్న బడ్డీలను తొలగించారు. కానీ ఈ ప్రాంతంలో ఉన్న బడ్డీలను తొలగించకపోవడంపై పలువురు మండిపడుతున్నారు. ఇదే ప్రాంతంలో వార్డు కార్యాలయం, సచివాలయాలు ఉన్నాయి. కానీ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదంటున్నారు. ఇక్కడ బడ్డీలను తొలగించకుండా ఎందుకు వదిలేశారో ఎవరికీ అర్థం కావడం లేదు. ఇక్కడ ఉన్న బడ్డీల వద్దకు వచ్చేవారు వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలో ఉన్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాల విడిచిపెట్టిన తర్వాత ఈ మార్గంలోనే రాకపోకలు సాగించాలి. రోడ్డుపైనే వాహనాల పార్కింగ్‌తో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బడ్డీలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పాలిటెక్నిక్ కళాశాల వసతిగృహంలో విద్యార్థులకు అవస్థలు

» భోజనం రుచి, శుభ్రత లేకపోవడంపై వెల్లువెత్తుతున్న నిరసనలు

» అపారిశుద్ధ్య వాతావరణంలో స్నానాలు, కాలకృత్యాలు



విద్యార్థులు స్నానాలు చేసే ప్రదేశం వద్ద పారిశుధ్యలోపం

కంచరపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వసతిగృహంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇక్కడ వసతిలో ప్రభుత్వ పాలిటెక్నిక్, కెమికల్ కళాశాల్లో వివిధ బ్రాంచిలలో చదువుతున్న 250 మంది విద్యార్థులు ఉంటున్నారు. వసతిగృహంలో ఉంటున్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు నెలనెలా రూ.2 వేల వరకు వసతిగృహ ఫీజులు చెల్లిస్తున్నారు. వీరికి నిత్యం అందిస్తున్న భోజనంలో శుచి, శుభ్రత ఉండకపోవడంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భోజనంలో అసలు నాణ్యత ఉండడం లేదని, తప్పనిసరి పరిస్థితుల నడుమ తినాల్సి వస్తోందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. అదేవిధంగా వసతి గృహంలో విద్యార్థులు కాలకృత్యాలు, స్నానాలు చేసే ట్యాంకు వద్ద నిరంతరం పారిశుధ్య లోపంపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు ఉండే గదులను ఆనుకుని పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో గతంలో పలుమార్లు విషసర్పాలు గదుల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో భయాందోళన చెందుతున్నారు. అధికారులు దృష్టి సారించి వసతిగృహంలో పారిశుధ్యం మెరుగుపర్చడంతో పాటు భోజనంలో నాణ్యత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మేయర్, జీవీఎంసీ కమిషనర్ దీపావళి శుభాకాంక్షలు

వెంకోజీపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగర ప్రజలు సంతోషంతో దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి ఆనందాల వెలుగులని, అందరూ నిర్వహించుకునే ముఖ్య పండుగలలో దీపావళి ఒకటని, దీనిని నగర ప్రజలు ఎంతో సంతోషంగా కుటుంబమంతా ఆనందం జరుపుకోవాలన్నారు. దీపావళి సందర్భంగా నగర ప్రజలు దీపావళిని కాలుష్య రహిత దీపావళిగా, స్వచ్ఛ దీపావళిగా శుభ దీపావళిగా నిర్వహించుకోవాలని కోరారు. చంటి పిల్లలు, గుండె వ్యాదులు కల వారికి, వృద్ధులకు ఎటువంటి హాని కలగకుండా, భయభ్రాంతులకు గురి చేయకుండా పండుగను నిర్వహించుకోవాలని మేయర్, కమిషనర్ సూచించారు.

కేజీహెచ్ సెక్యూరిటీ ఏజెన్సీపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్‌లో సెక్యూరిటీ బాధ్యతలు నిర్వర్తించే ఏజెన్సీపై పీజీఆర్ఎస్‌లో సీఐటీయూ ఫిర్యాదు చేసింది. సెక్యూరిటీ సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన మేరకు జీతాలు చెల్లించడం లేదన్నారు. స్పందించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్ విచారణ చేపట్టాలని ఆస్పత్రి అధికారులను ఆదేశించారు. దీంతో వారు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై వివరణ ఇవ్వాలంటూ సెక్యూరిటీ సంస్థకు నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలంటూ ఫిర్యాదుదారుడికి నోటీసు పంపారు. మూడు రోజుల్లో విచారణ పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. ప్రస్తుతం కేజీహెచ్ సెక్యూరిటీ బాధ్యతలు చూస్తున్న కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ నగర పరిధిలోని ఈఎన్‌టీ, మానసిక, ప్రాంతీయ కంటి, ఛాతి, అంటువ్యాధులు, విమ్స్, ఘోష ఆస్పత్రులకు సెక్యూరిటీ సిబ్బందిని నియమించింది. సుమారు 500 మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్టు చెబుతున్నారు.

జాతీయ రహదారిపై దీపాలకు మరమ్మతులు



వీధి దీపాలకు మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

మురళీనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ అధ్వర్యంలో నగరంలోని జాతీయ రహదారులకు కొత్త అందాలు చేకూరేలా పనులు చేపడుతున్నారు. ఎన్ఏడీ కొత్తరోడ్డు దాటి సిటీలోకి ప్రవేశించే దారిలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ జంక్షన్ నుంచి ఊర్వశి, బిర్లా జంక్షన్, తాటిచెట్లపాలెం ప్రాంతాల్లో నాలుగు రోడ్ల కూడళ్లలో డివైడర్లకు మరమ్మతులు చేపడుతున్నారు. పనుల తర్వాత డివైడర్లకు తెలుపు, నలుపు సూచి రంగులు వేసి సుందరంగా మలిచారు. అలాగే నాలుగు వరుసల జాతీయ రహదారిలో దెబ్బ తిన్న లైటింగ్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టి కొత్త దీపాలు అమరుస్తున్నారు. ప్రధాన రోడ్లు సహా, సర్వీసు లైనులోనూ లైటింగ్ పాడైన విద్యుత్ స్తంభాలపై కొత్త లైట్లు అమర్చారు.

హైవే మార్గంలో తొలగిన అడ్డంకులు



వీధి దీపాల విభాగం సిబ్బంది తరలిస్తున్న చెట్ల కొమ్మలు

మురళీనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గ ప్రాంతాల్లోని హైవే రోడ్ల డివైడర్లపై ఏపుగా పెరిగి, కరెంటు తీగెల్ని తాకుతున్న చెట్లను రెండు రోజులుగా తొలగిస్తున్నారు. వెడల్పాటి చెట్లు విద్యుత్ దీపాల్ని మూసేస్తుండటంతో వెలుగులు రోడ్డుపై పడక రాకపోకలు సాగించేవారు చీకటిలో ప్రయాణిస్తూ ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా చెట్లను తొలగిస్తున్నారు. అయితే వ్యర్థాలు అక్కడే పడి ఉండటంతో శనివారం వీటిని వీధి దీపాల నిర్వహణ విభాగం అధికారుల పర్యవేక్షణలో తరలించారు. దారి పొడవునా సుందరంగా మలిచిన గ్రీనరీ దెబ్బతినకుండా కొట్టి పడేసిన చెట్ల వ్యర్థాల్ని సిబ్బంది సాయంతో వ్యాన్లలో తరలించారు. దీంతో ఇకై రోడ్లపై వెలుగులు విరజిమ్మనున్నాయి. బస్టాపుల్లోనూ, ప్రధాన జంక్షన్లలో దీపాల వెలుగును మూసేస్తున్న చెట్ల కొమ్మల సమస్యను పరిష్కరించారు. పెద్ద పెద్ద చెట్ల శాఖల్ని తొలగించడం ద్వారా భారీవాహన రాకపోకలకు అనువుగా మార్చారు.

బాణసంచాతో బహుపరాక్!

ప్రమాదవశాత్తూ కంటికి గాయాలైతే ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఉచిత చికిత్సలు: డాక్టర్ మీనాక్షి



ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి

సీతమ్మధార, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రామాటాకీస్ రోడ్డు అంబేడ్కర్ భవన్ ఎదురుగా గల ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సోమవారం దీపావళి పండుగ రోజు కూడా తెరిచే ఉంటుంది. వైద్యులు అందుబాటులో ఉంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి తెలిపారు. దీపావళి బాణసంచా కాల్పుల్లో ప్రమాదవశాత్తూ ఎవరైనా కంటి గాయాల బారినపడే అవకాశం ఉన్నందున, ఎటువంటి సంఘటనలు చోటుచేసుకున్నా బాధితులకు చికిత్స అందించేందుకు వీలుగా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. టపాసులు, ఇతర పేలుడు పదార్థాలు కాల్చినప్పుడు దూరం పాటించాలని, కాల్చినప్పుడు తప్పనిసరిగా నూలు దుస్తులు ధరించాలని, దగ్గరలో నీళ్లతో బకెట్ ఉంచుకోవాలని, చేతుల్లో పెట్టి బాణసంచా కాల్చవద్దని ఆమె సూచించారు. బాణసంచా కాల్చినప్పుడు పొరపాటున కంటికి గాయాలు తగిలితే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించాలని, సొంత వైద్యం చేయవద్దని మీనాక్షి సూచించారు. నిర్లక్ష్యం చేస్తే అంధత్వం లేదా గాయాలబారిన పడే ప్రమాదం ఉందన్నారు. కంటికి ఎటువంటి ప్రమాదాలు సంభవించినా ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఉచిత చికిత్స లభిస్తుందని పేర్కొన్నారు.

విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవ ఏర్పాట్లు



జగదాంబ జంక్షన్‌లోని విశ్వేశ్వర స్వామి ఆలయం

మహారాణిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తీక మాసంలో పరమశివుడికి భక్తులు పూజలు, అభిషేకాలు చేసుకునేందుకు విశ్వేశ్వర స్వామి ఆలయంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. విశాఖ జగదాంబ జంక్షన్‌లో ఉన్న పురాతన మైన విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ మేనేజర్ అడపా దేవుళ్లు తెలిపారు. ఈ నెల 22 నుంచి కార్తీక మాసం ప్రారంభమవుతున్నందున ఆలయాన్ని మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. సోమవారాలు, ఏకాదశి పర్వదినం, కార్తీక పౌర్ణమి, ఇతర ప్రత్యేక దినాలలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక క్యూ లైన్లు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నెల రోజులు జరిగే ఉత్సవాల్లో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆలయంలో ఉచితంగా మజ్జిగ, తాగునీరు, ప్రసాదం అందించనున్నట్లు తెలిపారు.

నిరాశపరచిన దీపావళి వ్యాపారం



అమ్మకాలు లేక ఖాళీగా ఉన్న దుకాణదారుడు



సీతమ్మధార రైతుబజారు బయట విక్రయానికి ఉంచిన దీప ప్రమిదలు

సీతమ్మధార, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగకు మూడు రోజుల ముందు నుంచి ప్రమిదల విక్రయాలు ప్రారంభమై, నరక చతుర్థశి రోజున బాణసంచా విక్రయాలు ఊపందుకుంటాయి. కానీ ఏడాది దీపావళికి ఒక రోజు ముందు వ్యాపారాలు లేక నిరాశచెందారు. కొనుగోలుదారుల కోసం వ్యాపారులు ఎదురు చూడాల్సి వచ్చింది. తుపాను హెచ్చరికతో కంగారు పడిన వ్యాపారులు ఆదివారం వాతావరణం ప్రశాంతంగా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు. కానీ అనూహ్యంగా అమ్మకాలు సాగలేదు. సీతమ్మధార రైతు బజార్ బయట కొంత మంది చిరు వ్యాపారులు దీప ప్రమిదలు, పండుగ పూజకు అవసరమైన వస్తువులను ఉంచారు. కానీ అమ్మకాలు అంతంత మాత్రంగా ఉండటంతో, దుకాణాలన్నీ వెలవెలబోయాయి. లక్ష్మీదేవి ప్రతిమలు, కొబ్బరికాయలు, వివిధ రకాల ప్రమిదలు, నీటితో వెలిగించే దీపాలు, ఇతర పూజా సామగ్రిని విక్రయం కోసం సిద్ధం చేసినా అంతంతమాత్రంగానే కొనుగోలుదారులు రావడంతో నిరాశచెందారు. ఆదివారం సెలవు కావడంతో రద్దీగా ఉంటుందని ఆశపడినా పలుచగా వచ్చారు. పండుగ రోజైనా అమ్మకాలు పుంజుకుంటే అదే పదివేలని చిరు వ్యాపారులు ఆశగా చూస్తున్నారు.

విశాఖ-పార్వతీపురం మధ్య 27 వరకు ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ-పార్వతీపురం మధ్య ప్రత్యేక రైళ్లు నడపుతున్నామని సీనియర్ డీసీఎం పవన్‌కుమార్ తెలిపారు. 08501 నంబరు గల రైలు ఈ నెల 27 వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటలకు విశాఖలో బయలుదేరి మధ్యాహ్నం 12.20 గంటలకు పార్వతీపురం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08502 నంబరు గల రైలు ఈ నెల 27 వరకు మధ్యాహ్నం 12.45 గంటలకు పార్వతీపురంలో బయలుదేరి సాయంత్రం 4 గంటలకు విశాఖ చేరుతుంది. ఈ సర్వీసులు సింహాచలం, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, గజపతినగరం, కోమటిపల్లి, డొంకినవలస, బొబ్బిలి, సీతానగరం మీదుగా రాకపోకలు సాగిస్తాయన్నారు.

ఇద్దరు జర్నలిస్టుల పిల్లలకు ఆర్థిక సాయం

అక్కయ్యపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు సీనియర్ జర్నలిస్టుల పిల్లలకు విద్య, క్రీడా ప్రోత్సాహకాల కింద రూ. 25 వేల నగదును జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఆదివారం అందజేశారు. అక్కయ్యపాలెంలోని యూనియన్ కార్యాలయంలో సీనియర్ ఫొటో జర్నలిస్ట్ గణేష్ కుమారుడు సీహెచ్ మనోజ్ యాదవ్‌కు రూ.10 వేలు, మరో సీనియర్ జర్నలిస్ట్ కుమార్తె బీటెక్ విద్యార్థినికి రూ.15 వేలు ఇచ్చారు.

నిబంధనలకు విరుద్ధంగా బీచ్‌లో షాపు

» జీవీఎంసీ అధికారులకు వర్తక సంఘం ఫిర్యాదు



వర్తక సంఘం ఫిర్యాదులో ప్రస్తావించిన షాపు

మహారాణిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బీచ్‌లో పెద్ద కంటైనర్‌తో షాపు ఏర్పాటు చేయడంపై నగర బీచ్ వర్తక సంఘం జీవీఎంసీ ప్రత్యేక ప్రణాళిక అధికారికి ఆదివారం ఫిర్యాదు చేసింది. వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి తెడ్డు శంకరరావు మాట్లాడుతూ రామకృష్ణా బీచ్ సమీపంలో శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలతో కంటైనర్ తెచ్చి 'తృప్తి' పేరుతో ఒక దుకాణం ఏర్పాటు చేశారని, దీనికి ఎటువంటి అనుమతులు లేవని పేర్కొన్నారు. సీఆర్‌జడ్ నిబంధనలకు వ్యతిరేకంగా కాంక్రీట్ కట్టడాలు, కంటైనర్ల ఏర్పాటుకు పర్యావరణ, ఇతరర ప్రభుత్వ శాఖల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పలు కేసులలో హైకోర్టు ఆదేశాలిచ్చిన విషయాన్ని ఫిర్యాదులో వారు గుర్తుచేశారు. కోస్టల్ బ్యాటరీ నుంచి రుషికొండ బీచ్ వరకు కొత్తగా దుకాణాలు రాకుండా క్రమబద్ధీకరించాలని హైకోర్టులో కేసు ఉన్న విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. అధికారులు స్పందించి ఈ కంటైనర్ షాపును తొలగించాలని కోరారు.

ఇతరులకు సహాయం అందించాలి : సీపీ శంఖబ్రత బాగ్చి

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : అవసర సమయాల్లో ఇతరులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఎంవీపీ కాలనీ సత్యసాయి మందిరంలో సత్యసాయి యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన యువ వికాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితంలో మంచి పనులు చేయాలన్నారు. సత్యసాయి దివ్య ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. మంచి పనులే మనల్ని రక్షిస్తాయయన్నారు. సీపీని సత్యసాయి సేవా సంస్థల విశాఖ జిల్లా అధ్యక్షుడు పీఆర్ఎస్ఎన్ నాయుడు, ఇతర పదాధికారులు సన్మానించారు. కార్యక్రమంలో సిటీ కన్వీనర్ సాయి కుమార్, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

అలరించిన లక్ష్మీప్రియ గాత్ర కచేరీ


కీర్తనలు ఆలపిస్తున్న లక్ష్మీప్రియ

మహారాణిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : శ్రీరాఘవేంద్ర స్వామి ఆలయంలో ఐవీఎల్ శాస్త్రి సంగీత సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గాత్ర కచేరి ఆకట్టుకొంది. రామ్‌నగర్‌లోని శ్రీరాఘవేంద్ర స్వామి ఆలయంలో సమితి చైర్మన్ ఎ.వెంకటరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కుమారి ఆర్.లక్ష్మీప్రియతో మధురంగా పలు సంకీర్తనలు ఆలపించి ఆకట్టుకున్నారు. కె.గాయత్రీ వరేణ్యా, వీవీఎస్ బాలజీ యువరాజ్ వాద్య సహకారం అందజేశారు.ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, సమితి ప్రతినిదులు కె.సుబ్రమణ్యం, మదుబాబు, పి.జగన్మోహనరావు, మధుసూదనరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏయూలో ప్రకృతి పంటల సంత

మద్దిలపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర విశ్వవిద్యాలయం నార్త్ క్యాంపస్‌లో గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆర్గానిక్ సంతకు విశేష స్పందన లభించింది. ప్రకృతి పంటలు వినియోగించే నగర వాసులు సంతను సందర్శించి ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ కేంద్ర కమిటీ సభ్యులు జె.కుమారస్వామి మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించే పంటలను ఆరగించడం ఆరోగ్యకరమన్నారు. ఎరువులు వినియోగించి పండించిన పంటలు హానికరమన్నారు. హానికరమైన కెమికల్స్ వాడకుండా పండించిన బియ్యం, పప్పులు, కూరగాయలు, చెక్క గానుగ నూనెలు, బెల్లం, వంటి ఉత్పత్తులు విక్రయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, అశోక్, జేవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం

వెంకోజీపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : కొత్త వెంకోజీపాలెంలోని పీల వారి ఆధ్వర్యంలో ఆదివారం గౌరీ పరమేశ్వరి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు గౌరీ పరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించి, పందిరిలో పొందుపరిచారు. మహిళలంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21 రోజుల పాటు ఈ ఉత్సవాలను కొనసాగించనున్నట్టు మహిళలు తెలిపారు. కార్యక్రమంలో పీల రామలక్ష్మి, పీల జోష్యులపాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఏడుగురు గురుకుల విద్యార్థులు



ఆరిలోవ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర కారాగారం సమీపంలో గల శ్రీకృష్ణాపురంలో ఆదివారం స్కూలు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 వివిధ క్రీడా పోటీల్లో శ్రీకృష్ణాపురం అంబేడ్కర్ గురుకులానికి చెందిన ఏడుగురు విద్యార్థులుఎంపికైనట్టు గురుకులం ప్రిన్సిపాల్ రత్నవల్లి తెలిపారు. హ్యాండ్‌బాల్‌కు అభి లాష్, చిన్నబాబు, రాహుల్ వరప్రసాద్.., సాఫ్ట్‌బాల్‌లో మనోజ్, అశోక్, బేస్‌బాల్‌లో హేమంత్ ఎంపికైనట్టు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొంది, ఎంపికైన విద్యార్థు లు నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు గుంటూరు, కడప జిల్లాల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని రత్నవల్లి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను విశాఖ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సమన్వయ కర్త గ్రేసీ అభినందించారు.

వైద్య శిబిరం

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పల్మనాలజిస్ట్ కేత ఫణీందర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఇండస్, మెడికవర్ ఆసుపత్రుల సహకారంతో పదహారు రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్టు ఫణీందర్ తెలిపారు. ప్రత్యేక అతిథులుగా ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బుగత సత్యనారాయణ పాల్గొన్నారు. వైద్యులు సునీత, సుధారాణి, శ్వేత, కృష్ణమోహన్, మాదవి లత, విద్యాసాగర్ తదితరులు సేవలందించారు. తెలుగుదేశం నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి, సత్తిబాబు పాల్గొన్నారు.

బైక్ ను ఢీ కొన్న ఆటో : యువకుడికి గాయాలు

తగరపువలస, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : తగరపువలస దరి వలందపేట సర్వీసు రోడ్డులో ద్విచక్రవాహనంపై వస్తున్న చుక్క నాగరాజును శనివారం రాత్రి వెనుక నుంచి ఆటో ఢీ కొనడంతో కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే సమీపంలో ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చేర్పించి పోలీసులకు సమాచారం అందించారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్యూడ్ చిత్రానికి ప్రేక్షకాదరణ ఆనందదాయకం

» హీరో ప్రదీప్



సమావేశంలో మాట్లాడుతున్న చిత్ర హీరో ప్రదీప్ రంగనాథన్

డాబాగార్డెన్స్/సింహాచలం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మూడురోజుల క్రితం విడుదలైన 'డ్యూడ్' సినిమాకు ప్రేక్షకాదరణ బాగుందని చిత్ర కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్ సంతృప్తి వ్యక్తపరిచారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా నగరానికి వచ్చిన ప్రదీప్ ఆదివారం సింహాచలం వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ వర్గాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. కప్పస్తంభ ఆలింగనం చేసుకున్న ప్రదీప్ గోత్రనామాలతో అంతరాలయంలో ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు పూజ చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు ఆశీర్వచనాలీయగా, పర్యవేక్షణాధికారి బి.సత్యశ్రీనివాస్ ప్రసాదం అందజేశారు. నగరంలోని డాబాగార్డెన్స్‌లోని ఓ హోటల్‌లోనూ, సింహాచలంలోనూ ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తాను నటించిన రెండు సినిమాలతో పాటు తాజా డ్యూడ్ సినిమాకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారని, అందుకు ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. తమిళనాడులోనూ నా గత చిత్రాలకంటే డ్యూడ్‌కు ఎక్కువ కలెక్షన్స్ వస్తున్నాయని తెలిపారు. తన గత చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' కంటే తొలి, మలిరోజుల్లోనే నాలుగైదు రెట్లు ఎక్కువ కలెక్షన్స్ ఈ సినిమాకు వచ్చాయంటూ నిర్మాతలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. యువత సహా కుటుంబ సభ్యులందరూ చిత్రాన్ని బాగా ఆదరిస్తున్నారన్నారు. భవిష్యత్‌లో కూడా ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా చిత్రాల్లోని నటిస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. తనను కలిసిన అభిమానులతో హీరో ప్రదీప్ సెల్ఫీ తీసుకున్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై ఏపీటీఎఫ్ హర్షం

అక్కయ్యపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ఒక విడత డీఏ విడుదలకు ఆమోదం తెలపడాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) జిల్లా గౌరవాధ్యక్షుడు రాయుడు శ్రీనివాసరావు, సీతమ్మధార మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ దుర్గాకుమారి, శ్రీనివాసరావులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ సంకేతాలిచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 2004 సెప్టెంబరు 1కి ముందు నోటిఫికేషన్ ద్వారా సీపీఎస్ విధానంలోకి వచ్చిన ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేస్తామని చెప్పిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు విడుదల చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

గురుస్వామి మృతికి అయ్యప్ప సేవాసంఘం సంతాపం



వసంతరావు గురుస్వామి (ఫైల్)

అల్లిపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం విశాఖపట్నం శాఖ కార్యదర్శి, డీబీకే క్వార్టర్స్ వరసిద్ధి వినాయక భవాని శంకర ఆలయం అధ్యక్షుడు వసంతరావు గురుస్వామి ఆదివారం నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అయ్యప్ప సేవాసంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు దాసాన సత్యనారాయణ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన సేవలను గుర్తు చేస్తూ తూర్పుకోస్తా రైల్వేలో డీఆర్ఎంకు పీఏగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన ఆయన కేరళలోని శబరిమలలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అఖిల భారత అయ్యప్ప సేవాసంఘం సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యునిగా తెలుగు రాష్ట్రాల భక్తులకు సేవలందించారన్నారు.

'గూగుల్ రాకతో యువత వలసబాట ఉండదు'

అక్కయ్యపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖలో గూగుల్ ఏర్పాటుతో యువత ఉద్యోగాల కోసం వలసలు వెళ్లనవసరం లేదని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంతకుమార్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ల కృషితో గూగుల్‌ను ఏపీకి తీసుకొని రావడం వల్ల యువత జీవితాలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనాలోచిత నిర్ణయాలతో చతికిలబడి

- త్రిశంకు స్వర్గంలో కంచరపాలెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల
- 160 మంది విద్యార్థులకు ఒక్కరే టీచర్
- ఒకప్పుడు 296 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు
- అడ్డగోలు విలీనంపై ప్రజాగ్రహం
- ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్న తల్లిదండ్రులు



కంచరపాలెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో ప్రేమ్‌కుమార్ (ఫైల్)

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ కంచరపాలెం ప్రాథమిక పాఠశాల నిర్వహణ లోపంతో నీరసపడింది. ఈ పాఠశాలలో ప్రస్తుతం 160 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గతంలో ఇక్కడ పది మంది ఉపాధ్యాయులు పని చేసేవారు. కూటమి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తక్కువ మంది పిల్లలున్న ప్రాథమిక పాఠశాలలను సమీపంలో గల మరో పాఠశాలలో విలీనం చేయడానికి ఈ ఏడాది మార్చిలో జీవో విడుదల చేసింది. అయితే ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం ఒక పాఠశాలను మరొక పాఠశాలలో విలీనం చేయాలంటే.. తప్పనిసరిగా తల్లిదండ్రుల కమిటీ అంగీకారం ఉండాలి. అయితే గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారులు ఉద్దేశ పూర్వకంగానే నిబంధనలను పట్టించుకోకుండా అప్పట్లో 206 మంది విద్యార్థులు.. 10 మంది ఉపాధ్యాయులు ఉన్న కంచరపాలెం ప్రాథమిక పాఠశాలను సమీపంలో గల ఆర్పీపేట ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులకు కూడా తల్లిదండ్రుల అంగీకారం లేకుండానే తప్పుడు నివేదికలు ఇచ్చారనే ఫిర్యాదులు అందాయి. అప్పట్లో తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, స్థానికులు పాఠశాలను విలీనం చేయవద్దంటూ నిరసనలు తెలియజేసినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా తాము అనుకున్నది చేశారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల కమిటీ ప్రతినిధులు, స్థానికులు కలిసి అధికారుల తీరుకు వ్యతిరేకంగా ఈ ఏడాది పాఠశాలల పునఃప్రారంభం నుంచి దాదాపు రెండు నెలలు ఆందోళనలు చేపట్టారు. జిల్లా కలెక్టర్‌కు కూడా వినతులు సమర్పించారు. స్పందించిన జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ సంబంధిత విద్యాశాఖ అధికారులతో కలిసి పాఠశాలను పలుమార్లు సందర్శించి విద్యార్థులు, తల్లిదండ్రులుతో మాట్లాడి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అయినా వారు ససేమిరా అనడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపి వెళ్లిపోయారు. ఆ తరువాత అధికారులనుంచి ఎటువంటి సమాచారం రాక మళ్లీ ఎస్ఎఫ్ఐ నాయకులు, స్థానిక సీపీఎం నాయకుల ఆధ్వర్యంతో తల్లిదండ్రులు ఆందోళన బాట పట్టారు. 'మీ పాఠశాలను ఎక్కడా విలీనం చేయలేదు.. ఇక్కడే ఉంచుతున్నట్టు అధికారులు తెలపడంతో తల్లిదండ్రులు కాస్త శాంతించారు. అయితే అధికారులు చేపట్టిన విలీనం ప్రక్రియ వల్ల ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన బదిలీల్లో కంచరపాలెం పాఠశాలలో పోస్టులు చూపించకపోవడంతో ఒక్కరే ఇక్కడకు బదిలీపై వచ్చారు. 160 మంది విద్యార్థులకు ఒకరే టీచర్ ఉండడంతో వివిధ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో హడావుడిగా ఆర్పీపేట పాఠశాల నుంచి నలుగురు ఎస్జీటీలను కంచరపాలెం పాఠశాలకు డెప్యుటేషన్‌పై పంపించి ప్రస్తుతం పాఠశాలను నడిపిస్తున్నారు...పాఠశాలను విలీనం చేయలేదు.. త్వరలో కొత్త ఉపాధ్యాయులు వస్తారని అధికారులు చెప్పడంతో తల్లిదండ్రులు నిరీక్షించారు. అయితే మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందినవారికి ఇది ఫౌండేషన్ పాఠశాలగానే అధికారిక వెబ్‌సైట్‌లో కనిపించడంతో ఎవరూ తమ ఆప్షన్లను పెట్టుకోలేదు. వెరసి కథ మళ్లీ మొదటికే రావడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కంచరపాలెం పాఠశాల ఏ స్థితిలో ఉందో అధికారులు సమాధానం చెప్పాలని.. అసలు 206 మంది విద్యార్థులున్న పాఠశాలను విలీనం చేయాల్సిన అవసరం ఏముందంటూ ప్రశ్నిస్తున్నారు. పాఠశాలను యథావిధిగా కొనసాగించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. అధికారులు తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు



గౌరీ పరమేశ్వరుల ప్రతిమలను ఊరేగిస్తున్న భక్తులు

అల్లిపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లిపురం వెంకటేశ్వరమెట్ట వద్ద గౌరీ సేవాసంఘం, వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యంలో 78వ గౌరీపరమేశ్వరుల లీలా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం అర్ధరాత్రి శ్రీగౌరీపరమేశ్వరుల ప్రతిమలను పురవీధుల్లో ఊరేగించి గ్రంథాలయం ఆవరణలో నిలుపుదల చేశారు. ఈ ఉత్సవాలు నవంబరు 15న అనుపు ఉత్సవంతో ముగుస్తాయని, ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పొలమరశెట్టి వెంకటశ్యామ్ కుమార్, పొలమరశెట్టి శ్రీను తెలిపారు. ఊరేగింపులో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన



జీఎస్టీ ప్రయోజనాల్ని తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

మురళీనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్తరంలోని 50వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై నివాసితులకు అవగాహన కల్పించారు. వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ఎస్.వరప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు తెన్నేటినగర్ 234 ఎన్నికల బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. జీఎస్టీ తగ్గింపుతో చేకూరే లాభాల్ని తెలియజేస్తూ ప్రభుత్వం ప్రజోపయోగ కార్యక్రమాల దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియరు టీడీపీ నాయకులు ఎం.శ్రీనివాస్, కిరణ్, నాగరాజు తదితరులు హాజరయ్యారు.

42వ వార్డులో మళ్లీ వెలిసిన బడ్డీలు!



రైల్వేన్యూకాలనీ కేఎస్ఎం పాఠశాల వద్ద బడ్డీలు

అక్కయ్యపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 42వ వార్డులోని పలు ప్రాంతాల్లో రహదారిని ఆక్రమించి బడ్డీలు వెలిశాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. రైల్వేన్యూకాలనీలోని కేఎస్ఎం పాఠశాల వెనుక, ముందు ఇనుప బడ్డీలు తయారు చేసి ఏర్పాటు చేశారు. కొన్ని బడ్డీలు గతంలో ఉన్నవే. మరికొన్ని కొత్తవి పెట్టారు. కొద్ది రోజుల క్రితం జీవీఎంసీ అధికారులు స్మార్ట్ సిటీలో భాగంగా రోడ్డుపై ఉన్న బడ్డీలను తొలగించారు. కానీ ఈ ప్రాంతంలో ఉన్న బడ్డీలను తొలగించకపోవడంపై పలువురు మండిపడుతున్నారు. ఇదే ప్రాంతంలో వార్డు కార్యాలయం, సచివాలయాలు ఉన్నాయి. కానీ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదంటున్నారు. ఇక్కడ బడ్డీలను తొలగించకుండా ఎందుకు వదిలేశారో ఎవరికీ అర్థం కావడం లేదు. ఇక్కడ ఉన్న బడ్డీల వద్దకు వచ్చేవారు వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలో ఉన్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాల విడిచిపెట్టిన తర్వాత ఈ మార్గంలోనే రాకపోకలు సాగించాలి. రోడ్డుపైనే వాహనాల పార్కింగ్‌తో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బడ్డీలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పాలిటెక్నిక్ కళాశాల వసతిగృహంలో విద్యార్థులకు అవస్థలు

» భోజనం రుచి, శుభ్రత లేకపోవడంపై వెల్లువెత్తుతున్న నిరసనలు

» అపారిశుద్ధ్య వాతావరణంలో స్నానాలు, కాలకృత్యాలు



విద్యార్థులు స్నానాలు చేసే ప్రదేశం వద్ద పారిశుధ్యలోపం

కంచరపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వసతిగృహంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇక్కడ వసతిలో ప్రభుత్వ పాలిటెక్నిక్, కెమికల్ కళాశాల్లో వివిధ బ్రాంచిలలో చదువుతున్న 250 మంది విద్యార్థులు ఉంటున్నారు. వసతిగృహంలో ఉంటున్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు నెలనెలా రూ.2 వేల వరకు వసతిగృహ ఫీజులు చెల్లిస్తున్నారు. వీరికి నిత్యం అందిస్తున్న భోజనంలో శుచి, శుభ్రత ఉండకపోవడంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భోజనంలో అసలు నాణ్యత ఉండడం లేదని, తప్పనిసరి పరిస్థితుల నడుమ తినాల్సి వస్తోందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. అదేవిధంగా వసతి గృహంలో విద్యార్థులు కాలకృత్యాలు, స్నానాలు చేసే ట్యాంకు వద్ద నిరంతరం పారిశుధ్య లోపంపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు ఉండే గదులను ఆనుకుని పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో గతంలో పలుమార్లు విషసర్పాలు గదుల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో భయాందోళన చెందుతున్నారు. అధికారులు దృష్టి సారించి వసతిగృహంలో పారిశుధ్యం మెరుగుపర్చడంతో పాటు భోజనంలో నాణ్యత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మేయర్, జీవీఎంసీ కమిషనర్ దీపావళి శుభాకాంక్షలు

వెంకోజీపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగర ప్రజలు సంతోషంతో దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి ఆనందాల వెలుగులని, అందరూ నిర్వహించుకునే ముఖ్య పండుగలలో దీపావళి ఒకటని, దీనిని నగర ప్రజలు ఎంతో సంతోషంగా కుటుంబమంతా ఆనందం జరుపుకోవాలన్నారు. దీపావళి సందర్భంగా నగర ప్రజలు దీపావళిని కాలుష్య రహిత దీపావళిగా, స్వచ్ఛ దీపావళిగా శుభ దీపావళిగా నిర్వహించుకోవాలని కోరారు. చంటి పిల్లలు, గుండె వ్యాధులు కల వారికి, వృద్ధులకు ఎటువంటి హాని కలగకుండా, భయభ్రాంతులకు గురి చేయకుండా పండుగను నిర్వహించుకోవాలని మేయర్, కమిషనర్ సూచించారు.

కేజీహెచ్ సెక్యూరిటీ ఏజెన్సీపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్‌లో సెక్యూరిటీ బాధ్యతలు నిర్వర్తించే ఏజెన్సీపై పీజీఆర్ఎస్‌లో సీఐటీయూ ఫిర్యాదు చేసింది. సెక్యూరిటీ సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన మేరకు జీతాలు చెల్లించడం లేదన్నారు. స్పందించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్ విచారణ చేపట్టాలని ఆస్పత్రి అధికారులను ఆదేశించారు. దీంతో వారు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై వివరణ ఇవ్వాలంటూ సెక్యూరిటీ సంస్థకు నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలంటూ ఫిర్యాదుదారుడికి నోటీసు పంపారు. మూడు రోజుల్లో విచారణ పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. ప్రస్తుతం కేజీహెచ్ సెక్యూరిటీ బాధ్యతలు చూస్తున్న కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ నగర పరిధిలోని ఈఎన్‌టీ, మానసిక, ప్రాంతీయ కంటి, ఛాతి, అంటువ్యాధులు, విమ్స్, ఘోష ఆస్పత్రులకు సెక్యూరిటీ సిబ్బందిని నియమించింది. సుమారు 500 మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్టు చెబుతున్నారు.

జాతీయ రహదారిపై దీపాలకు మరమ్మతులు



వీధి దీపాలకు మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

మురళీనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఆధ్వర్యంలో నగరంలోని జాతీయ రహదారులకు కొత్త అందాలు చేకూరేలా పనులు చేపడుతున్నారు. ఎన్ఏడీ కొత్తరోడ్డు దాటి సిటీలోకి ప్రవేశించే దారిలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ జంక్షన్ నుంచి ఊర్వశి, బిర్లా జంక్షన్, తాటిచెట్లపాలెం ప్రాంతాల్లో నాలుగు రోడ్ల కూడళ్లలో డివైడర్లకు మరమ్మతులు చేపడుతున్నారు. పనుల తర్వాత డివైడర్లకు తెలుపు, నలుపు సూచి రంగులు వేసి సుందరంగా మలిచారు. అలాగే నాలుగు వరుసల జాతీయ రహదారిలో దెబ్బ తిన్న లైటింగ్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టి కొత్త దీపాలు అమరుస్తున్నారు. ప్రధాన రోడ్లు సహా, సర్వీసు లైనులోనూ లైటింగ్ పాడైన విద్యుత్ స్తంభాలపై కొత్త లైట్లు అమర్చారు.

హైవే మార్గంలో తొలగిన అడ్డంకులు



వీధి దీపాల విభాగం సిబ్బంది తరలిస్తున్న చెట్ల కొమ్మలు

మురళీనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గ ప్రాంతాల్లోని హైవే రోడ్ల డివైడర్లపై ఏపుగా పెరిగి, కరెంటు తీగెల్ని తాకుతున్న చెట్లను రెండు రోజులుగా తొలగిస్తున్నారు. వెడల్పాటి చెట్లు విద్యుత్ దీపాల్ని మూసేస్తుండటంతో వెలుగులు రోడ్డుపై పడక రాకపోకలు సాగించేవారు చీకటిలో ప్రయాణిస్తూ ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా చెట్లను తొలగిస్తున్నారు. అయితే వ్యర్థాలు అక్కడే పడి ఉండటంతో శనివారం వీటిని వీధి దీపాల నిర్వహణ విభాగం అధికారుల పర్యవేక్షణలో తరలించారు. దారి పొడవునా సుందరంగా మలిచిన గ్రీనరీ దెబ్బతినకుండా కొట్టి పడేసిన చెట్ల వ్యర్థాల్ని సిబ్బంది సాయంతో వ్యాన్లలో తరలించారు. దీంతో ఇకై రోడ్లపై వెలుగులు విరజిమ్మనున్నాయి. బస్టాపుల్లోనూ, ప్రధాన జంక్షన్లలో దీపాల వెలుగును మూసేస్తున్న చెట్ల కొమ్మల సమస్యను పరిష్కరించారు. పెద్ద పెద్ద చెట్ల శాఖల్ని తొలగించడం ద్వారా భారీవాహన రాకపోకలకు అనువుగా మార్చారు.

బాణసంచాతో బహుపరాక్!

ప్రమాదవశాత్తూ కంటికి గాయాలైతే ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఉచిత చికిత్సలు: డాక్టర్ మీనాక్షి



ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి

సీతమ్మధార, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రామాటాకీస్ రోడ్డు అంబేడ్కర్ భవన్ ఎదురుగా గల ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సోమవారం దీపావళి పండుగ రోజు కూడా తెరిచే ఉంటుంది. వైద్యులు అందుబాటులో ఉంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి తెలిపారు. దీపావళి బాణసంచా కాల్చుల్లో ప్రమాదవశాత్తూ ఎవరైనా కంటి గాయాల బారినపడే అవకాశం ఉన్నందున, ఎటువంటి సంఘటనలు చోటుచేసుకున్నా బాధితులకు చికిత్స అందించేందుకు వీలుగా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. టపాసులు, ఇతర పేలుడు పదార్థాలు కాల్చినప్పుడు దూరం పాటించాలని, కాల్చినప్పుడు తప్పనిసరిగా నూలు దుస్తులు ధరించాలని, దగ్గరలో నీళ్లతో బకెట్ ఉంచుకోవాలని, చేతుల్లో పెట్టి బాణసంచా కాల్చవద్దని ఆమె సూచించారు. బాణసంచా కాల్చినప్పుడు పొరపాటున కంటికి గాయాలు తగిలితే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించాలని, సొంత వైద్యం చేయవద్దని మీనాక్షి సూచించారు. నిర్లక్ష్యం చేస్తే అంధత్వం లేదా గాయాలబారిన పడే ప్రమాదం ఉందన్నారు. కంటికి ఎటువంటి ప్రమాదాలు సంభవించినా ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఉచిత చికిత్స లభిస్తుందని పేర్కొన్నారు.

విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవ ఏర్పాట్లు



జగదాంబ జంక్షన్‌లోని విశ్వేశ్వర స్వామి ఆలయం

మహారాణిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తీక మాసంలో పరమశివుడికి భక్తులు పూజలు, అభిషేకాలు చేసుకునేందుకు విశ్వేశ్వర స్వామి ఆలయంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. విశాఖ జగదాంబ జంక్షన్‌లో ఉన్న పురాతనమైన విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ మేనేజర్ అడపా దేవుళ్లు తెలిపారు. ఈ నెల 22 నుంచి కార్తీక మాసం ప్రారంభమవుతున్నందున ఆలయాన్ని మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. సోమవారాలు, ఏకాదశి పర్వదినం, కార్తీక పౌర్ణమి, ఇతర ప్రత్యేక దినాలలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక క్యూ లైన్లు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నెల రోజులు జరిగే ఉత్సవాల్లో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆలయంలో ఉచితంగా మజ్జిగ, తాగునీరు, ప్రసాదం అందించనున్నట్లు తెలిపారు.

నిరాశపరచిన దీపావళి వ్యాపారం



అమ్మకాలు లేక ఖాళీగా ఉన్న దుకాణదారుడు



సీతమ్మధార రైతుబజారు బయట విక్రయానికి ఉంచిన దీప ప్రమిదలు

సీతమ్మధార, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగకు మూడు రోజుల ముందు నుంచి ప్రమిదల విక్రయాలు ప్రారంభమై, నరక చతుర్థశి రోజున బాణసంచా విక్రయాలు ఊపందుకుంటాయి. కానీ ఏడాది దీపావళికి ఒక రోజు ముందు వ్యాపారాలు లేక నిరాశచెందారు. కొనుగోలుదారుల కోసం వ్యాపారులు ఎదురు చూడాల్సి వచ్చింది. తుఫాను హెచ్చరికతో కంగారు పడిన వ్యాపారులు ఆదివారం వాతావరణం ప్రశాంతంగా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు. కానీ అనూహ్యంగా అమ్మకాలు సాగలేదు. సీతమ్మధార రైతు బజార్ బయట కొంత మంది చిరు వ్యాపారులు దీప ప్రమిదలు, పండుగ పూజకు అవసరమైన వస్తువులను ఉంచారు. కానీ అమ్మకాలు అంతంత మాత్రంగా ఉండటంతో, దుకాణాలన్నీ వెలవెలబోయాయి. లక్ష్మీదేవి ప్రతిమలు, కొబ్బరికాయలు, వివిధ రకాల ప్రమిదలు, నీటితో వెలిగించే దీపాలు, ఇతర పూజా సామగ్రిని విక్రయం కోసం సిద్ధం చేసినా అంతంతమాత్రంగానే కొనుగోలుదారులు రావడంతో నిరాశచెందారు. ఆదివారం సెలవు కావడంతో రద్దీగా ఉంటుందని ఆశపడినా పలుచగా వచ్చారు. పండుగ రోజైనా అమ్మకాలు పుంజుకుంటే అదే పదివేలని చిరు వ్యాపారులు ఆశగా చూస్తున్నారు.

విశాఖ-పార్వతీపురం మధ్య 27 వరకు ప్రత్యేక రైళ్లు


విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ-పార్వతీపురం మధ్య ప్రత్యేక రైళ్లు నడపుతున్నామని సీనియర్ డీసీఎం పవన్‌కుమార్ తెలిపారు. 08501 నంబరు గల రైలు ఈ నెల 27 వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటలకు విశాఖలో బయలుదేరి మధ్యాహ్నం 12.20 గంటలకు పార్వతీపురం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08502 నంబరు గల రైలు ఈ నెల 27 వరకు మధ్యాహ్నం 12.45 గంటలకు పార్వతీపురంలో బయలుదేరి సాయంత్రం 4 గంటలకు విశాఖ చేరుతుంది. ఈ సర్వీసులు సింహాచలం, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, గజపతినగరం, కోమటిపల్లి, డొంకినవలస, బొబ్బిలి, సీతానగరం మీదుగా రాకపోకలు సాగిస్తాయన్నారు.

ఇద్దరు జర్నలిస్టుల పిల్లలకు ఆర్థిక సాయం

అక్కయ్యపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు సీనియర్ జర్నలిస్టుల పిల్లలకు విద్య, క్రీడా ప్రోత్సాహకాల కింద రూ. 25 వేల నగదును జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఆదివారం అందజేశారు. అక్కయ్యపాలెంలోని యూనియన్ కార్యాలయంలో సీనియర్ ఫొటో జర్నలిస్ట్ గణేష్ కుమారుడు సీహెచ్ మనోజ్ యాదవ్‌కు రూ.10 వేలు, మరో సీనియర్ జర్నలిస్ట్ కుమార్తె బీటెక్ విద్యార్థినికి రూ.15 వేలు ఇచ్చారు.

నిబంధనలకు విరుద్ధంగా బీచ్‌లో షాపు

» జీవీఎంసీ అధికారులకు వర్తక సంఘం ఫిర్యాదు



వర్తక సంఘం ఫిర్యాదులో ప్రస్తావించిన షాపు

మహారాణిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బీచ్‌లో పెద్ద కంటైనర్‌తో షాపు ఏర్పాటు చేయడంపై నగర బీచ్ వర్తక సంఘం జీవీఎంసీ ప్రత్యేక ప్రణాళిక అధికారికి ఆదివారం ఫిర్యాదు చేసింది. వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి తెడ్డు శంకరరావు మాట్లాడుతూ రామకృష్ణా బీచ్ సమీపంలో శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలతో కంటైనర్ తెచ్చి 'తృప్తి' పేరుతో ఒక దుకాణం ఏర్పాటు చేశారని, దీనికి ఎటువంటి అనుమతులు లేవని పేర్కొన్నారు. సీఆర్‌జడ్ నిబంధనలకు వ్యతిరేకంగా కాంక్రీట్ కట్టడాలు, కంటైనర్‌ల ఏర్పాటుకు పర్యావరణ, ఇతరర ప్రభుత్వ శాఖల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పలు కేసులలో హైకోర్టు ఆదేశాలిచ్చిన విషయాన్ని ఫిర్యాదులో వారు గుర్తుచేశారు. కోస్టల్ బ్యాటరీ నుంచి రుషికొండ బీచ్ వరకు కొత్తగా దుకాణాలు రాకుండా క్రమబద్ధీకరించాలని హైకోర్టులో కేసు ఉన్న విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. అధికారులు స్పందించి ఈ కంటైనర్ షాపును తొలగించాలని కోరారు.



గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం

మల్కాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి ప్రకాశనగర్‌లో శ్రీగౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలను శనివారం రాత్రి నుంచి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్కాపురం నుంచి ప్రకాశనగర్‌కు వరిదుబ్బును భక్తులు నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ ఉత్సవాలు నవంబర్ 22 వరకు జరుగుతాయి. కాగా సోమవారం దీపావళి పండుగను పురస్కరించుకుని గౌరీదేవిని అన్నపూర్ణదేవిగా అలంకరించి పూజలు జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. అలాగే నవంబరు 5న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సహస్ర దీపాలంకరణ, 7వ తేదీ సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు, 16న అన్న ప్రసాద వితరణ, 18న గౌరీపరమేశ్వరుల కల్యాణాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ఎన్.ఎ.డి.జంక్షన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 90వ వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు బుచ్చిరాజుపాలెం ఎస్సీ కాలనీలో చేపట్టిన బోరింగ్ నిర్మాణ పనులను ఆదివారం కార్పొరేటర్ బొమ్మిడి రమణ ప్రారంభించారు. అనంతరం సీతారామరాజునగర్‌లో ఏడాకుల చెట్ల వల్ల ఇబ్బందులు పడుతున్నట్టు స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే హార్టీకల్చర్ అధికారులతో మాట్లాడి ఆ చ చెట్లను తొలగించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో డీఈ వీరయ్య, ఏఈ సతీశ్, గోవింద్, కిశోర్, బొత్స రావు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సంతకాల సేకరణ

ఎన్.ఎ.డి.జంక్షన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వైసీపీ 52వ వార్డు కార్యాలయంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యేలా చర్యలు చేపడుతుందని ఆరోపించారు. నాయకులు జియ్యాని మారుతి, కృష్ణ, శ్రీదేవి, వర్మ, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ 87వ వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు తైనాల విజయకుమార్ పాల్గొని మాట్లాడారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, ప్రగడ శంకరరావు, శ్రీనివాసరావు, ఎం.దామోదర్, డి.దానప్పలు, బొండా గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **కానిస్టేబుల్**: జగదాంబ, రమాదేవి,
- **బల్టీ**: గోకుల్
- **కాంతార 2**: మెలోడి, శరత్, శ్రీరామా, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2(104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **ఓజీ**: శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, లీలామహల్, కిన్నెర, కామేశ్వరి, వెంకటేశ్వర-1, 2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, సుకన్య, మౌర్య (గోపాలపట్నం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)
- **మిరాయి**: జగదాంబ, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య(గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఇడ్లీ కొట్టు**: శ్రీ వెంకటేశ్వర, రమాదేవి

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 26, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 36, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 30, బీరకాయలు 34, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 20, క్యారెట్ 58, దొండకాయలు 30, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 70, బరబాటి 40, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 66, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 62, కీర దోస 32, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 34, చిలగడదుంపలు 36, కంద 48, దేముడు చిక్కుడు 86, గోరు చిక్కుడు 40, కూర పెండలం 32, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 22, మామిడి అల్లం 90, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	545
విజయనగరం	549
శ్రీకాకుళం	549

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	125
లైవ్ ధర	145
విత్ స్కిన్	260
స్కిన్‌లెస్	270

ఆరోగ్యదాయకం సీతాఫలం

- ప్రస్తుతం మార్కెట్లో విరివిగా లభ్యం
- ధర ప్రియమైనా ఆశాజనకంగా సాగుతున్న అమ్మకాలు



విక్రయానికి సిద్ధంగా ఆటోలో సీతాఫలాలు

కూర్మన్నపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సీతాఫలం.. పేరు వినగానే నోళ్లలో అందరికీ లాలాజలం ఊరుతుంది. ఫలాల్లో అతి మధురమైన ఫలం సీతాఫలం. ఔషధాల గనిగా పేర్కొందిన ఈ ఫలం ద్వారా ఎన్నో విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. అందుకే వైద్యులు కూడా ఈ పండును తినమని సిఫారసు చేస్తుంటారు. సంవత్సరంలో పరిమితి కాలంలో మాత్రమే దొరికే ఈ పండ్లను చూడగానే తినకుండా ఎవరూ ఉండలేరు. ప్రస్తుతం మార్కెట్లో ఎక్కడ చూసినా సీతాఫలాలే కనిపిస్తున్నాయి.

నగరంలోని రైతు బజార్లు, బహిరంగ మార్కెట్లలో, ప్రధాన కూడళ్లలో వీటిని జోరుగా విక్రయిస్తున్నారు. దీంతో ప్రజలు వీటిని కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పల్లెల్లోని ప్రజలు సీతాఫలాల సీజన్ వచ్చిందంటే మొదటి పండును సీతారాములకు నైవేద్యంగా సమర్పిస్తుంటారు. మన రాష్ట్రంలో ఈ ఫలాలను ఎక్కువగా శ్రీకాకుళం, అరకు, చింతపల్లి, పాడేరు, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో పండిస్తుంటారు. ఈ ఏడాది సీతాఫలాలకు గిరాకీ ఎక్కువగా ఉందని, అమ్మకాలు ఆశాజనకంగా సాగుతున్నాయి పలువురు వ్యాపారులు చెబుతున్నారు.

పోషకాలు పుష్కలం..

అన్ని రకాల పండ్ల కన్నా సీతాఫలాన్ని ఆరోగ్యానికి చిరునామాగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఈ ఫలంలోని సహజ చక్కెరలు, యాంటీ ఆక్సిడెంట్లు, అధిక శాతంలో విటమిన్లు, కాల్షియం, కాపర్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఈ పండు ముఖ్య లక్షణం ఏమిటంటే ఎన్ని గ్రాముల పండు ఉంటుందో అన్నే గ్రాముల క్యాలరీలు ఉంటాయి. ఈ పండును తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్-సీ ఉండడం వల్ల కంటిచూపు మెరుగుపడుతుంది. మెగ్నీషియం వల్ల గుండె నొప్పి, పక్షవాతం రాకుండా కాపాడుతుంది. కండరాల బలహీనత, రక్తప్రసరణ లోపం, ఒత్తిడి, బలహీనత, హైబీపీల నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. క్రమం తప్పకుండా ఈ ఫలాలను తీసుకుంటే కీళ్ల నొప్పులు నివారణకు, చిగుళ్ల వ్యాధులు, అల్సర్లను తగ్గిస్తుంది.

ఈ ఏడాది ధర ప్రియం

-శివరామకృష్ణ, వ్యాపారి



ఈ ఏడాది సీతాఫలాలు చాలా ఖరీదు ఉన్నాయి. రైతు దగ్గర ఒక్కో పండు రూ.30 నుంచి 40 కొనుగోలు చేస్తున్నాం. రవాణా ఖర్చులను కలుపుకుని మాకు గిట్టుబాటు అయ్యే ధరకే వీటిని విక్రయిస్తున్నాం. ప్రస్తుతం పెద్దసైజు సీతాఫలాలను డజను సుమారు రూ.500 వరకు అమ్ముతున్నారు. చిన్న సైజు ఫలాలైతే డజను రూ.250 నుంచి రూ.300 మధ్య ధరలో విక్రయిస్తున్నాం. కొంతమంది కొనుగోలుదారులు ధరతో సంబంధం లేకుండా కొంటున్నారు. మరికొంతమంది బేరాలు ఆడుతున్నారు.



గాజువాక ఆదర్శ మైదానంలో బాణసంచా కొనుగోలు చేస్తున్న ప్రజలు



సుజాతనగర్‌లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు

కిటకిటలాడుతున్న బాణసంచా దుకాణాలు

గాజువాక, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచే కొనుగోలుదారులు అధిక సంఖ్యలో ప్రజలు గాజువాకలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్దకు చేరుకుని మతాబులు కొనుగోలు చేశారు. అయితే గతంలో కంటే ఈ ఏడాది సుమారు ఇరవై శాతం మేర ధరలు అధికంగా ఉన్నాయని పలువురు కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు అధికంగా ఉన్నా పిల్లల కోసం కొనుగోలు చేయక తప్పదని పేర్కొన్నారు. ఆయా దుకాణాల సముదాయాల వద్ద ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా పలు విభాగాల అధికారులు ముందస్తుగా పటిష్ఠ చర్యలు చేపట్టారు.

పెందుర్తి: పెందుర్తి, సుజాతనగర్, నరవ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లలో ఆదివారం సాయంత్రం నుంచి బాణసంచా విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో 37 స్టాళ్లను ఏర్పాటు చేశారు. బాణసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటులో దుకాణదారులు ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని సీఐ సతీశ్‌కుమార్ హెచ్చరించారు.

సమరశీల ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలి

సీపీఎం ఎంపీ కె.రాధాకృష్ణన్

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కార్మిక వర్గం సమరశీల ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేయాలని సీపీఎం ఎంపీ కె.రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి ఇక్కడి గురజాడ కళాక్షేత్రంలో జరిగిన సీఐటీయూ ప్లాంట్ 12వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను తమకు అనుకూలంగా ఉన్న కార్పొరేట్లకు కారుచౌకగా అప్పగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. స్టీల్ ప్లాంటుపై కేంద్రం కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు పార్లమెంట్ వేదికగా తాము గళం వినిపిస్తున్నామని పేర్కొన్నారు. స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు డీవీఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కార్మిక సంఘాలు లేని కర్మాగారాలను సృష్టించాలనే యోచనతో కేంద్రం ఉందని మండిపడ్డారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ దేశానికి ఆర్థిక వనరుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం చిన్నచూపు చూస్తుందని, వాటిని కార్పొరేట్లకు అప్పగించేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఎలాంటి పోరాటాలకైనా కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం.జగ్గునాయుడు, కుమార్, రామారావు, జె.అయోధ్యరాం, వైటీ దాసు, యు.రామస్వామి, బి.అప్పారావు, పుల్లారావు, బి.తౌడన్న, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాధాకృష్ణన్



వెంపల్లినగర్ జంక్షన్ దగ్గర డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తిష్ఠ వేసిన మురుగు

ప్రధాన కూడలిలో మురుగు తిష్ఠ

భరించరాని దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

పెదగంట్యాడ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 74వ వార్డు పరిధి వెంపల్లినగర్, సీతానగరం, దల్లివానిపాలెం జంక్షన్‌లో రోడ్డు పక్కన ఉన్న ఓపెన్ డ్రెయిన్ స్వచ్ఛ విశాఖకు మచ్చలా తయారైంది. చుట్టూ బహుళ అంతస్థుల భవనాలు, హోటళ్లు, షాపులు, వ్యాపార సంస్థలు ఉన్నాయి. ఇవన్నీ కాకుండా ఇది నాలుగు కాలనీలకు ముఖ్యమైన జంక్షన్. ఈ కూడలి పక్కనే ఓపెన్ డ్రెయిన్ ఉంది. ఇది నిత్యం మురుగు నిల్వతో ఉండడంతో భరించరాని దుర్వాసన వెలువడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు వృద్ధి చెంది స్వైరవిహారం చేస్తున్నాయని, దీంతో స్థానికులు పలు రకాల రోగాల బారినపడుతున్నారని వాపోతున్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించండి, నీటి నిల్వలు ఎక్కడ లేకుండా చూసుకోవాలని, దోమలను లార్వా దశలోనే నాశనం చేయండంటూ ఇంటింటి ప్రచారం సాగిస్తున్న జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు ఇక్కడి పరిస్థితిని గమనించకపోవడం దారుణమని స్థానికులు మండిపడుతున్నారు. ఇక్కడ మురుగు ఏళ్లతరబడి తిష్ఠ వేసినా పట్టించుకునే నాథులే కరువయ్యారని, పందులు గుంపులుగా సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడి ఓపెన్ డ్రెయిన్‌కు ఇరువైపులా గోడ కట్టి అండర్‌గ్రౌండ్ డ్రెయిన్‌గా మార్చాలని స్థానిక ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ అధికారులకు స్థానికులు కోరుతున్నారు.

23 నుంచి అయ్యప్ప భక్తులకు అన్నదానం

షీలానగర్ ఆలయంలో నిర్వహణ ▸▸ గురుస్వామి అదపాక వెంకటరమణ



గురుస్వామి వెంకటరమణ

ఆటోనగర్/అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): శ్రీస్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి డిసెంబర్ 27వ తేదీ వరకు షీలానగర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు గురుస్వామి అదపాక వెంకటరమణ తెలిపారు. గత పాతికేళ్లగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అయ్యప్ప భక్తులు, భవానీ, శివమాల ధారణ చేసిన భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా ఆయన కోరారు. ఆసక్తి గల భక్తులు అన్నదాన కార్యక్రమంలో తమ సేవలను అందించవచ్చన్నారు. అలాగే ఆర్థిక సహాయం చేయాలనుకునే భక్తులు ఆలయ కమిటీని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌లో శేషుకు కాంస్య పతకం



దుడ్డు శేషును సత్కరిస్తున్న దృశ్యం

మల్కాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 58వ వార్డు గణపతినగర్‌కు చెందిన దుడ్డు శేషు 40వ జాతీయ అథ్లెటిక్స్ మీట్‌లో అండర్-18 పురుషుల 200 మీటర్ల పరుగు పందెంలో మంచి ప్రతిభను కనబరిచి మూడో స్థానంలో నిలిచి కాంస పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం శేషును స్థానికులు ఘనంగా సత్కరించారు. అలాగే ఆయన పేరట స్థానికంగా ఉన్న ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో ములగాడ మండల అధ్యక్షుడు లక్కరాజు రామకృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూళ్ల సమస్యల పరిష్కారానికి కృషి

అప్సా రాష్ట్ర అధ్యక్షుడు వి.సుబ్రహ్మణ్యరాజు

కూర్మన్నపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడమే అప్సా (ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్) ధ్యేయమని రాష్ట్ర అధ్యక్షుడు వి.సుబ్రహ్మణ్యరాజు అన్నారు. 86వ వార్డులోని రామకృష్ణ స్కూల్, 70వ వార్డు శ్రీసాయి విద్యానికేతన్, భాస్కర్ విద్యానికేతన్, గిరీశ్ విద్యానికేతన్, శ్రీసాయి శర్వాణీ, వెంకటేశ్వర పాఠశాలలతో పాటు పలు ప్రైవేటు స్కూళ్లలో ఆదివారం నిర్వహించిన 'మిత్రమా ఎలా ఉన్నారు' కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15 జిల్లాల్లో పర్యటించి ప్రైవేటు స్కూళ్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించామన్నారు. అనంతరం జిప్సా ప్రతినిధి పాలవలస భాస్కర్ పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అప్సా, జిప్సా ప్రతినిధులు వి.సుందరం, శ్రీనివాస్, పి.వాసుదేవరావు, లలిత, ఎస్.రవికుమార్, రామకృష్ణ, షణ్ముఖరావు, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.



మిత్రమా ఎలా ఉన్నారు కార్యక్రమంలో అప్సా, జిప్సా ప్రతినిధులు



మిత్రమా ఎలా ఉన్నారు కార్యక్రమంలో అప్సా, జిప్సా ప్రతినిధులు

డాక్టర్ చంద్రశేఖర్‌కు సత్కారం

పెందుర్తి-రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వివిధ దేశాల్లోని కార్పొరేట్ సెక్టార్లలో వేలాది మందికి ధ్యాన శిక్షణ ఇచ్చి పిరమిడ్ మాస్టర్లగా తీర్చిదిద్దిన మైత్రేయ బుద్ధ పిరమిడ్ విశ్వవిద్యాలయానికి (బెంగళూరు) మేనేజింగ్ ట్రస్టీగా విశేష సేవలందించిన బుద్ధ క్వాంటమ్ సీఈవో డాక్టర్ పి.చంద్రశేఖర్‌కు మరో డాక్టరేట్ లభించింది. ఆనాపాన సతి ధ్యాన విద్య ద్వారా యువతను ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించడమే కాకుండా యూట్యూబ్, జూమ్‌ల ద్వారా ధ్యాన తరగతులు నిర్వహించినందుకు గాను చంద్రశేఖర్ సేవలను గుర్తించి అమెరికాలోని ఫ్లోరిడా యోగా సంస్కృతి విశ్వవిద్యాలయం పిలాసిఫీ విభాగంలో గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆయనను పాపయ్యరాజుపాలెంలోని బ్రహ్మర్షి పిరమిడ్ ధ్యానశక్తి క్షేత్రంలో ఆదివారం పలువురు ప్రముఖులు, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్సీ రత్నకుమారి, విశాఖ గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ, ధ్యాన ప్రధాన డాక్టర్ జేకే, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు కె.రాజు, ఈశ్వరమ్మ, జ్యోతి, కామేశ్వరరావు, సతీశ్, లక్ష్మి, సోమేశ్వరరావు, ఆత్మానందం, తదితరులు పాల్గొన్నారు.

రేపు అమృతరావు జయంతి

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంటును విశాఖలో ఏర్పాటు చేసేందుకు ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఉక్కు కర్మాగారాన్ని సాధించిన దివంగత టి.అమృతరావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్టు అమృతరావు మనవడు టి.మోహన్‌గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న కోగంటి లెనిన్‌బాబు, దీప్తి, తదితరులు

'ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజల సంక్షేమం, ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు, టీడీపీ వార్డు ఇన్‌చార్జి అడుసుమల్లి దీప్తి అన్నారు. స్టీల్ ప్లాంటులో ఆదివారం సూపర్ సిక్స్ అమలు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అగ్రగామి గూగుల్ సంస్థను విశాఖలో నెలకొల్పడం ప్రతి ఒక్క ఆంధ్రుడు గర్వించదగ్గ విషయమన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రగతికి సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు భవానీ, భార్గవి, చైతన్య, నరేంద్ర, రాజేశ్, రాజీవ్, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై అవగాహన

వేపగుంట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వేపగుంట సమీపంలో గల లక్ష్మీపురంలో పెందుర్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో అనధికార మద్యం విక్రయాలు, వాటి కొనుగోలు కారణంగా తలెత్తే ఇబ్బందుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా ఎక్కడైనా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్టయితే తమకు సమాచారం అందజేయాలని కోరారు. బెల్ట్ షాపులను ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ. బి.శ్రీనివాసరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

దీపావళికి ఆర్టీసీ 12 ప్రత్యేక సర్వీసులు


ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి ప్రయాణికుల రద్దీ నియంత్రణకు ఆర్టీసీ విశాఖ రీజియన్ యాజమాన్యం ఆదివారం 12 ప్రత్యేక సర్వీసులు నడిపింది. విద్య, ఉద్యోగ, వ్యాపార, ఇతర వ్యవహారాల రీత్యా వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వారు స్వస్థలాల్లో దీపావళి పండుగ జరుపుకునేందుకు ఆసక్తిచూపడంతో ఆర్టీసీ బస్సులకు రద్దీ పెరిగింది. దీనితో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులు వేశారు. హైదరాబాదుకు 2, విజయవాడకు 3, శ్రీకాకుళం, పలాస, ఇచ్ఛాపురం ప్రాంతాలకు 4, విజయనగరం, సాలూరు, పార్వతీపురం ప్రాంతాలకు 3 ప్రత్యేక సర్వీసులు నడిపారు. ఈ ప్రాంతాల్లో షెడ్యూల్ సర్వీసులు ఉన్నప్పటికీ వాటి పరిమితికి మించిన విధంగా ప్రయాణికుల డిమాండ్ ఉండటంతో ఈ స్పెషల్స్ నడిపారు. దీపావళి తరువాత తిరుగు ప్రయాణికుల డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చునని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

రేపు విశాఖ నుంచి బెంగళూరుకు ప్రత్యేక రైలు

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మంగళవారం (ఈ నెల 21న) విశాఖ నుంచి బెంగళూరుకు ప్రత్యేక నడుపుతున్నామని సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. 08545 నంబరు గల రైలు ఈ నెల 21న ఉదయం 8.20 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.45 గంటలకు బెంగళూరు చేరుతుంది. ఈ రైలుకు ఒక సెకెండ్ ఏసీ, నాలుగు థర్డ్ ఏసీ, తొమ్మిది స్లీపర్, నాలుగు జనరల్ సెకెండ్‌క్లాసు, రెండు సెకండ్ క్లాసు కమ్ లగేజి కమ్ బ్రేక్ వ్యాన్ ఉంటాయి. దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కుప్పం, బంగారపేట, కృష్ణరాజపురం మీదుగా ఈ రైలు నడుస్తుంది.

పట్టాలు తప్పిన గూడ్స్


» విశాఖ- కిరండూల్ మధ్య రైళ్ల రాకపోకలకు అంతరాయం



పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖ- కిరండూల్ రైల్వే లైన్‌లోని త్యాడ, చిమిడిపల్లి స్టేషన్ల మధ్య ట్రాక్‌పై బండరాయి పడడంతో ఆదివారం బచేలి నుంచి విశాఖ వస్తున్న గూడ్స్ రైలు యాక్సీల్స్ పట్టాలు తప్పాయి. సమాచారం అందుకున్న అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ ఘటనతో విశాఖ, కిరండూల్ మధ్య రాకపోకలు సాగించే రైళ్లను రద్దుచేశారు. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో సంఘటన జరగ్గా, 11.20 గంటలకు పట్టాలను పునరుద్ధరించారు. కాగా జత ర్యాక్ కొరత కారణంగా కిరండూల్ నుంచి విశాఖ వచ్చే 58502 నంబరు గల రైలును సోమవారం (20న) రద్దుచేశారు.

తీరానికి చేరిన ముళ్ల కప్ప కళేబరం



సాగర్‌నగర్ తీరానికి చేరిన తెల్లముళ్లకప్ప కళేబరం

సాగర్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సముద్రతీరంలో తెల్ల ముళ్లకప్ప కళేబరం ఆదివారం లభ్యమైంది. భూమిమీద సంచరించే కప్పల్లా ఇవి ఉభయచరాలు కావు. పేరుకే సముద్రకప్ప అని పిలుస్తారు.ఈ కప్పలు శరీరమంతా ముళ్లతో నిండినలుపు, తెలుపు రంగులో ఉంటాయి. వీటిని తమిళనాడు మరికొన్ని రాష్ట్రాల వారు ఆహారంగా తీసుకుంటారు. ఇక్కడి మత్స్యకారుల వలకు చిక్కుకుని మృత్యువాత పడుతుంటాయి. తీరానికి చేరిన సముద్ర తెల్లకప్పను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.



పవిత్రోత్సవాల్లో భాగంగా పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు



స్వామివారి శాంతి కల్యాణాన్ని జరుపుతున్న దృశ్యం

ముగిసిన పద్మనాభుని పవిత్రోత్సవాలు

పద్మనాభం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పద్మనాభంలోని అనంత పద్మనాభస్వామి క్షేత్రంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు ఆదివారంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. దేవస్థానం, ఉత్సవ కమిటీ సంయుక్తంగా కుంతీమాధవస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి పీఎల్ఎన్ రాజు పర్యవేక్షణలో అర్చకులు పి.సీతారామాంజనేయస్వామి ఆధ్వరంలో మంగళవాయిద్యాల నడుమ వేదపండితుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం వేద మంత్రోచ్ఛారణలతో స్వామివారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేసి నిత్య హోమాలు చేసి యజ్ఞకుండంలో పూర్ణాహుతిని నివేదించారు. కలశాలలో ఆవాహన చేసిన పవిత్రజలాలను ఆలయంలోకి తీసుకువెళ్లి స్వామివార్లకు అలంకరించిన పవిత్రాలను విసర్జన చేశారు. విశేషార్చనల అనంతరం కుంతీమాధవస్వామి మూలవిరాట్‌తో పాటు ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం రుక్మిణీ సత్యభామ సహిత మాధవస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేసి సంప్రదాయబద్ధంగా శాంతి కల్యాణాన్ని జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, వైస్ ఎంపీపీ ఈ.రాజేశ్వరి, ఈశ్వరరావు దంపతులు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కె.నగేశ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు కె.లక్ష్మి, ఎర్నాయుడు దంపతులు, సర్పంచ్ టి.పాప, పద్దు దంపతులు, సీఐ శ్రీధర్, ఉత్సవ కమిటీ సభ్యులు బి.రాము, ఆర్.సన్యాసిరావు, టి.పైడిరాజు, హంస మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

» వైభవంగా స్వామివారి శాంతి కల్యాణం

క్రీడాకారులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం



ప్రతిభా పురస్కారాలు అందుకున్నవారితో అతిథులు

విశాఖపట్నం స్పోర్ట్స్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ద ఒలింపిక్ సంఘం విశాఖ శాఖ ప్రతిభ గల క్రీడాకారులకు పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం నిర్వహించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని దివంగత శ్రీరామినేని కోదండరామయ్య క్రీడా హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ప్రత్యేక అతిథిగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త క్రీడా విధానం ద్వారా క్రీడారంగం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విశాఖను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. క్రీడారంగంలో అత్యున్నత క్రీడా అవార్డులు అందుకున్న వ్యక్తులు విశాఖలో ఉండడం గర్వకారణమన్నారు. నగరంలో మరిన్ని అంతర్జాతీయ, జాతీయ టోర్నీలు నిర్వహించేందుకు క్రీడా సంఘాల సహకారం అవసరమన్నారు. ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ క్రీడా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. విశాఖ నుంచి ఒలింపిక్స్ వంటి అత్యున్నత టోర్నీలలోనే కాకుండా అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు ఉండడం విశాఖ క్రీడారంగానికి గర్వకారణమన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చూపిన ఒలింపియన్ ఎర్రాజీ జ్యోతి (అథ్లెటిక్స్), టి.లిఖిత (కరాటే), చింతకాయల నిఖిల్ (స్కేటింగ్), ఎన్.మౌర్య (వాలీబాల్), ఉత్తమ క్రీడా విలేకరిగా డాక్టర్ సత్యనారాయణ, కోచ్‌గా పీవీఎన్.ప్రసాద్‌రెడ్డి (అథ్లెటిక్స్), ఎస్.గోపీకృష్ణ (హ్యాండ్‌బాల్)లను ఘనంగా సత్కరించి నగదు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, ఏయూ స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.విజయ్‌మోహన్, డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు, జీవీఎంసీ స్పోర్ట్సు డైరక్టర్ టి.రాజు, ద్రోణాచార్య అవార్డీ ఐ.వెంకటేశ్వరరావు, రవిరాజు, టీఎస్ఆర్.ప్రసాద్, డి.నాగేశ్వరరావు, ఎం.నారాయణరావు పాల్గొన్నారు.

నవంబరు 1న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించాలి

» తెలుగుదండు డిమాండ్



తెలుగుతల్లి విగ్రహం వద్ద లేఖ విడుదల చేస్తున్న తెలుగుదండు నాయకులు

మద్దిలపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని తెలుగుదండు వ్యవస్థాపకుడు ఫణిశయన సూరి డిమాండ్ చేశారు. మద్దిలపాలెంకూడిలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద 'అక్షతులైరి.. ఆంధ్రులు' పేరిట ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయిందే కాని మన రాష్ట్రం కాదన్నారు. అందుకే వచ్చే 1న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అవతరణ దినోత్సవం నిర్వహించాలన్నారు. మాతృ భాషాభివృద్ధి ప్రాధికార సంస్థను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసి తెలుగు భాషను పరిరక్షించాలని కోరారు. 2014 నుంచి 2019 వరకు కనీసం అధికార భాషా సంఘాన్ని కూడా నియమించకుండా తెలుగు భాషను అనాథను చేశారన్నారు. ఇప్పటికైనా భాషావేత్తలు, భాషాభిమానుల సూచనల మన్నించి తెలుగు భాషాభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్య చిన్నసూర్యనారాయణ, అడపా రామకృష్ణ, రాజమన్నార్ హేమ. ఉండవల్లి సుజాత, దేవీశ్రీ, నాంచారయ్యా, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన శాస్త్రీయ నృత్యాలు



నృత్య ప్రదర్శన ఇస్తున్న బాలికలు

మధురవాడ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా మధురవాడ శిల్పారామంలో ఆదివారం నగరానికి చెందిన జోష్ డ్యాన్స్ అకాడమీ కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. మహా గణపతి.. కీర్తనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా కొండలలో నెలకొన్న, ముకుందా.. ముకుందా.., అమ్మా భవానీ.., జతిశ్వరం తదితర వాటితో పాటు రాజాం కొండమీద.., కోయిలారా.. ఆడొద్దు మామ.. తదితర జానపద గీతాలకు లిఖిత, లూహిత, దీక్ష, అశ్రిత, మూక్షిత, కోమలి తదితరులు నృత్యాలు చేశారు.

రేపు జిల్లాకు రానున్న ఇన్‌చార్జి మంత్రి డోల

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి మంగళవారం జిల్లాకు రానున్నారు. ఒంగోలు నుంచి రైలులో ఉదయం 4.35 గంటలకు రైల్వే స్టేషన్‌కు చేరుకుని, అక్కడి నుంచి నేరుగా సర్క్యూట్ హౌస్‌కు వెళతారు. 9.30 గంటలకు పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జీవీఎంసీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఆ తరువాత స్థానికంగా ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రి 7.10 గంటలకు రైల్వేస్టేషన్‌కు చేరుకుని ఒంగోలు వెళతారు.

ముఖ్యమంత్రికి ఉద్యోగవర్గాల కృతజ్ఞతలు

» ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు దీపావళి కానుకగా ఒక విడత డీఏ మంజూరుచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు కె.ఈశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. 12వ పీఆర్సీ అమలు, మహిళా ఉద్యోగులు 180 రోజుల పిల్లల సంరక్షణ సెలవు (చైల్డ్‌కేర్ లీవ్) పదవీ విరమణలోపు ఎప్పుడైనా వినియోగం, సంఘాల కార్యాలయ భవనాలకు గతంలో ఉన్న విధానం ప్రకారం ఆస్తిపన్ను చెల్లింపు, 2004కు ముందు నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగంలో చేరిన వారికి పాత పింఛన్ విధానం అమలుకు హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తంచేశారు. దీపావళి కానుకగా సీఎం ప్రకటించిన రాయితీల సాధనకు కృషిచేసిన ఏపీ జేఏసీ చైర్మన్, ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణకు విశాఖ జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.రవిశంకర్, నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వై.నారాయణరావు, వీవీఆర్‌వీ సత్యనారాయణలు ధన్యవాదాలు తెలిపారు.

చికెన్ షాపుల్లో దారుణం

... 5వ పేజీ తరువాయి

పరిస్థితి ఏర్పడుతుంది. అలాంటి సమయంలో ఎక్కువ కోళ్లు చనిపోతాయి. ఇలాంటివి జనావాసాలకు దూరంగా తీసుకెళ్లి లోతుగా గోతిలో పూడ్చిపెట్టాలి. అయితే కొందరు ట్రేడర్లు, కోళ్లఫారాల యజమానులు వాటిని వ్యాన్లలో చికెన్ దుకాణాలకు తరలించేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మార్కెట్ ధర కంటే 20శాతం తక్కువకు విక్రయించేస్తారు. దీనివల్ల ట్రేడర్లకు ఎంతోకొంత ఖర్చులు రాగా, చికెన్ వ్యాపారులు చనిపోయిన కోళ్లను ఆరోగ్యంగా ఉండే కోళ్లతో కలిపి ప్రజలకు విక్రయించేస్తున్నారు. అయితే అలాంటి చికెన్ తినడం వల్ల ప్రజారోగ్యానికి ప్రమాదం.

పెదగదిలిలో వెలుగులోకి

ఇటీవల ఆరిలోవ సమీపంలోని పెదగదిలి జంక్షన్‌లో ఒక చికెన్ దుకాణం వద్ద రెండు కోళ్లవ్యాన్‌లు లోడుతో వచ్చి ఆగాయి. వాటిలో చనిపోయిన కోళ్లను ఇద్దరు వ్యక్తులు పదేసి చొప్పున ఒక దుకాణం వద్ద దింపి వెళ్లిపోయారు. అక్కడ మరో దుకాణం ముందు ఆపి అక్కడ కూడా పదేసి చనిపోయిన కోళ్లను దింపారు. ఈ దృశ్యాన్ని కొందరు సెల్‌ఫోన్‌లో వీడియో తీసి జీవీఎంసీ ప్రజారోగ్యవిభాగం అధికారులకు పంపించారు. జోన్-2 ప్రజారోగ్యవిభాగం అధికారులు వీడియోలో కనిపించిన దుకాణం వద్దకు వెళ్లి రూ. 5వేలు జరిమానా విధించి చేతులు దులిపేసుకున్నారు. ఆ వ్యాన్‌లు ఎక్కడి నుంచి వచ్చాయి? నగరంలో ఏయే దుకాణాలకు చనిపోయిన కోళ్లను సరఫరా చేశాయి. చికెన్‌షాప్ నిర్వాహకులు గతంలో ఎన్నిసార్లు అలా చేశారు వంటి వివరాలు ఆరా తీయలేదు.

అధికారులకు తెలిసినా...

నగరంలో చాలా చికెన్ దుకాణాల్లో ఈతరహా దారుణాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని, ఆదాయమే పరమావధిగా కొందరు వ్యాపారులు ప్రజారోగ్యానికి చిల్లులు పెడుతున్నారని సమాచారం. ఇప్పటికైనా జవీఎంసీ అధికారులు ఈ దందాపై దృష్టిపెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జూ పార్కుకు సందర్శకుల తాకిడి

» రూ.2.5 లక్షల ఆదాయం



మధ్యాహ్న భోజనాలు చేస్తున్న సందర్శకులు

ఆరిలోవ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలకు ఆదివారం సందర్శకుల తాకిడి పెరిగింది. సుమారు ,3,030 మంది జూ పార్కును సందర్శించారు వీరి నుంచి సుమారు రూ.2,50,880 ఆదాయం సమకూరినట్టు క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు కటుంబ సమేతంగా జూ పార్కుకు విచ్చేశారు. చెట్ల వద్ద గల దిమ్మెలపైన కూర్చొని మధ్యాహ్న భోజనాలు చేశారు. కొంతమంది అనేక రకాల జంతువుల మోటుల వద్దకు వెళ్లి సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. కాగా జిరాఫీ మోటు వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న సందర్శకులు ఆనందంతో కేరింతలు కొట్టారు. ఇక కార్తీక మాసం ప్రారంభం కానుండడంతో జూ సందర్శనకు వచ్చే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

తీరం...జన సంద్రం

బీచ్ రోడ్డు: ఆర్కే బీచ్‌లో ఆదివారం సందడి వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి ఎటు చూసినా జనం కనిపించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలిరావడంతో తీరమంతా కోలాహలంగా మారింది. సాయంత్రం పిల్లా పాపలతో ఉల్లాసంగా గడిపారు. నగరంతో పాటు వివిధ ప్రాంతాలనుంచి వాహనాల్లో అధిక సంఖ్యలో సందర్శకులు రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. సముద్రంలో స్నానాలు చేసేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

క్రైం... crime news

యువకుడి ఆత్మహత్య

మల్కాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మల్కాపురం పోలీసు స్టేషన్ పరిధి ప్రకాశనగర్ గవరవీధిలో నివాసం ఉంటున్న బిహార్ వాసి రవికుమార్ (22) శనివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి రాజేశ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. రవికుమార్ బిహార్ నుంచి ఉపాధి నిమిత్తం ఇక్కడకు వచ్చి హెచ్‌పీసీఎల్‌లో కాంట్రాక్టు లేబర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల అప్పులు ఎక్కువ కావడంతో పాటు ఆరోగ్య సమస్యలు వేధిస్తుండడంతో ఫ్యాన్ హుక్కుకు టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే రవికుమార్ ఆదివారి ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో స్థానికులు కిటికీలో నుంచి లోపలకు చూడగా ఉరి వేసుకుని కనిపించడంతో మల్కాపురం పోలీసులకు సమాచారం అందించారు. ఇచ్చారు. వారు ఘటనా స్థలికి చేరుకుని మృతుడి కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులను రక్షించిన బీచ్ లైఫ్ గార్డ్స్



రక్షించిన విద్యార్థులతో బీచ్ లైఫ్‌గార్డ్స్

మద్దిలపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆర్కే బీచ్‌లో కెరటాల తాకిడికి సముద్రం లోపలకు కొట్టుకుపోయిన ఇద్దరు విద్యార్థుల ప్రాణాలను బీచ్‌లైఫ్ గార్డ్స్ రక్షించారు. హైదరాబాద్‌కు చెందిన అయిదుగురు బీటెక్ విద్యార్థులు నగరానికి వచ్చారు. ఆదివారం ఆర్కే బీచ్‌కు వెళ్లి కాసేపు సరదాగా ఆటలాడారు. మధ్యాహ్నం సమయంలో స్నానం చేయడానికి సముద్రం లోపలకు దిగారు. ఇంతలో అలలు ఉధృతం కావడంతో ఇంజమాముల్, నయీంలు లోపలకు కొట్టుకుపోయారు. అలల్లో చిక్కుకున్న విద్యార్థులను గమనించిన బీచ్‌లైఫ్ గార్డ్స్ వెంటనే సముద్రం లోపలకు వెళ్లారు. నీటిలో మునిగిపోతున్న ఇంజమాముల్, నయీంలను పట్టుకుని ఒడ్డుకు తీసుకొచ్చారు. దీంతో విద్యార్థులంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం విద్యార్థులకు కౌన్సిలింగ్ చేసి పంపించారు.

తిరుమలనగర్‌లో చోరీ

» ఆరున్నర తులాలు బంగారు ఆభరణాలు అపహరణ

కూర్మన్నపాలెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87 వార్డు తిరుమలనగర్‌లో శనివారం అర్ధరాత్రి దాటాక చోరీ జరిగింది. అందరూ నిద్రిస్తున్న సమయంలో చాకచక్యంగా తలుపు గడియ తీసిన దొంగ బీరువాలోని ఆరున్నర తులాల బంగారు ఆభరణాలను తస్కరించాడు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. హిందూస్థాన్ షిప్‌యార్డులో మేనేజర్‌గా పనిచేస్తున్న ఎం.నాగేశ్వరరావు తిరుమలనగర్‌లో నివాసముంటున్నాడు. శనివారం భోజనాలు ముగించుకొని నిద్రపోయారు. అర్ధరాత్రి దాటాక దొంగ ఇంట్లోకి ప్రవేశించాడు. అందరూ మత్తునిద్రలో ఉన్నట్టు గ్రహించి బెడ్‌రూమ్‌లో ఉన్న నాలుగు తులాల పుస్తెలు తాడు, తులంన్నర చెయిన్, అర తులం రింగు, రూ. 5 వేలు నగదును దోచుకొని ఉడాయించాడు. ఉదయం లేచి చూసిన నాగేశ్వరరావు చోరీ జరిగినట్టు గుర్తించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాపారులకు దీపావళి ధమాకా!

... 5వ పేజీ తరువాయి



క్రయ సాయంతో బాణసంచా తరలిస్తున్న దృశ్యం

అమ్మకాలు భారీగానే సాగాయి. ఇక దీపావళి సందర్భంగా సోమవారంపై వ్యాపారులు భారీ ఆశలు పెట్టుకున్నారు. శని, ఆదివారాల్లో 40 నుంచి 50 శాతం అమ్మకాలు సాగా యి. వర్షం లేకపోతే మంచి వ్యాపారం జరుగుతుందని భావిస్తున్నారు. ఫ్యామిలీ ప్యాక్, స్పెషల్ ప్యాక్‌లను ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో ప్యాక్‌లో 20 నుంచి 50 వరకు ఐటెమ్స్ ఉంటున్నాయి. స్పెషల్ బాక్సు ధర రూ.800 నుంచి రూ.5 వేలు వరకు ఉన్నాయి.

అమ్మకాలు బాగున్నాయి



మూడేళ్లతో పోలిస్తే అమ్మకాలు పెరిగాయి. సోమవారం కూడా వర్షం పడక పోతే 100 శాతం అమ్మకాలు సాగే వీలుంది. ధరలు అందుబాటులో ఉండడంతో ప్రజలు భారీగా వస్తున్నారు. ఆదివారం జిల్లాలో పెద్దఎత్తున విక్రయాలు సాగాయి.

- కె.రాజశేఖర్, వైజాగ్ ఫైర్ వర్కర్స్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్

షాపుల వద్ద భారీ రద్దీ



రెండు, మూడేళ్లతో పోలిస్తే భారీ సంఖ్యలో కొనుగోలుదారులు వచ్చారు. ప్రతి షాపు కిక్కిరిసిపోయింది. గత ఏడాది రూ.3 వేలు సామగ్రి కొన్నాం. ఈ ఏడాది రూ.2500కే ఎక్కువ వచ్చాయి. ధరలు భారీగా పెరిగినట్టు అనిపించలేదు.

- కె.వరలక్ష్మి, మధురవాడ

అనుమతుల్లేకుండానే విక్రయాలు

విశాఖపట్నం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఎలాంటి అనుమతులు లేకుండానే బాణసంచా విక్రయాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఏటా దీపావళికి నాలుగైదు రోజులు ముందుగానే బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు అధికారులు అనుమతులు జారీచేస్తుంటారు. ఈ ఏడాది పండగ ముందురోజు వరకు అనుమతులు జారీచేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేకపోయినా కొందరు ఏయూ ఇంజనీరింగ్‌మైదానం, ఎంవీపీకాలనీలోని ఏఎస్‌రాజా మైదానం, గాజువాక ప్రాంతాల్లో దుకాణాలను ఏర్పాటుచేసేశారు. నిబంధనలు పాటించాలని సీపీ శంఖబ్రతబాగ్చి వారంరోజుల ముందే మార్గదర్శకాలు జారీచేసినా పట్టించుకోలేదు. దుకాణాల మధ్య దూరం, ఇసుక బకెట్లు, నీటిడ్రమ్ములు, అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయలేదు. దీనిని సీపీ సీరియస్‌గా తీసుకుని వాటిని తొలగించేందుకు సన్నద్ధమయ్యారు. ఇంతలో ఏమైందో దుకాణాలను తొలగించేందుకు వెళ్లినపోలీసులు ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా వ్యాపారులకు సూచనలిచ్చి వెళ్లిపోయారు. ఏయూ మైదానంలోని దుకాణాలను తనిఖీ చేసేందుకు బయలుదేరిన సీపీ ఆ నిర్ణయాన్ని విరమించుకున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆదివారం నాటికి కూడా దుకాణాలకు పోలీస్, అగ్నిమాపకశాఖ నుంచి అనుమతులు లేనిప్పటికీ విక్రయాలు సాగుతున్నాయి. కొందరు పోలీసు సిబ్బందే వ్యాపారుల వెనుకుండి విక్రయాలకు భరోసా ఇచ్చారని, అగ్నిమాపక శాఖ అధికారులు కూడా వంత పాడారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

హాజరు వివాదం

... 5వ పేజీ తరువాయి

సమస్యతో సర్వర్ పనిచేయకపోతే పాఠశాల విద్యాశాఖ బాధ్యత వహించాలి తప్ప టీచర్లు కాదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టీఆర్.అంబేడ్కర్ స్పష్టంచేశారు. సమావేశాలకు భౌతికంగా హాజరును పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అయితే క్లస్టర్ సమావేశాలకు గురుకుల పాఠశాలల టీచర్లు హాజరుకాలేదని పలువురు చెబుతున్నారు. గురుకులాలు డీఈవో పరిధి కాకపోడంతో అక్కడ పనిచేసే టీచర్లు విద్యాశాఖ ఆదేశాలు పట్టించుకోలేదని వ్యాఖ్యానించారు. క్లస్టర్ సమావేశాళక్లో ఉపాధ్యాయులకు అకడమిక్‌గా పునశ్చరణ తరగతులు నిర్వహిస్తారు. సబ్జెక్టు వారీగా రూపొందించిన వీడియోలు ప్రదర్శించి సందేహాలుంటే నివృత్తి చేయడానికి రిసోర్స్ పర్సన్లు ఉంటారు. అందువల్ల ప్రతి టీచర్ ఈ సమావేశాలకు రావాలని, కాని గురుకులాల టీచర్లు రాలేదన్నారు.